www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 26 ఆగస్టు 2025
5
వైఎస్ఆర్

28 నుంచి మెగా డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి- కడప అర్బన్

మెగా డిఎస్‌సి అభ్యర్థులకు ఈనెల 28 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు డిఇఒ షంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు గెజిటెడ్ ఆఫీసర్ చేత అటెస్టేట్ చేసిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకురావాలని పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ కేటగిరి పోస్టులకు గాను జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లోకి వచ్చిన అభ్యర్థులకు వారి వ్యక్తిగత మెగా డిఎస్‌సి లాగిన్ ద్వారా కాల్ లెటర్లు అందజేశామని పేర్కొన్నారు. కాల్ లెటర్లు డౌన్‌లోడ్ చేసుకుని అందులో పేర్కొన్న సూచనలు అనుసరించాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట ఐదు పాస్‌పోర్టు సైజు ఫొటోలను తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

వికలాంగుల పింఛన్లను

వెంటనే పునరుద్ధరించాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో వికలాంగుల విభాగం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - కడప

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న వికలాంగులు

అకారణంగా లక్షలాదిమంది వికలాంగుల పింఛను తొలగించడం దారుణమని ఈ కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదని వైసిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి, వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, రాష్ట్ర అధ్యక్షులు సి. మహేంద్ర, బి.హెచ్. ఇలియాస్, పాకా సురేష్ సురేష్, పేర్కొన్నారు. వికలాంగుల పెన్షన్లను తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం వైసిపి వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలగించిన వికలాంగుల పింఛన్లు వెంటనే పునరుద్ధరించి సెప్టెంబర్ 1 నాటికి అందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు, ఉద్యమాలు, ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. నిబంధనల పేరుతో పథకాల్లో కోతలు విధిస్తుందన్నారు. అకారణంగా లక్షలాది మంది లబ్ధిదారుల ఫించన్లు తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల మంది ఫించన్లు తొలగించారన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చేసి అందించారన్నారు. 15 నెలల కూటమి పాలనలో ప్రజలకు చేసిందేమీ ఏం లేదు, మంచి చేయకపోగా ఉన్న పథకాలు అమలు చేయడం లేదని ఘాటుగా విమర్శించారు.సూపర్ సిక్స్ అన్నారు కానీ అమలు లో మాత్రం చేతులెత్తేసారన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బండారు సూర్యనారాయణ, పులి సునీల్ కుమార్, వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో.. వికలాంగులకు న్యాయం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా 7757 మందికి పింఛన్లు తొలగించిన విడుదల చేశారని, గత ప్రభుత్వంలో ఇచ్చిన సదరం సర్టిఫికెట్లు నకిలీవని సాకు చూపి కూటమి ప్రభుత్వం పింఛన్లు తొలగించడం దారుణమని వాపోయారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు డి.మాతయ్య నగర అధ్యక్షులు బి. ప్రసాద్, వంద మంది వికలాంగుల పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : అన్యాయంగా తమ పింఛన్లను రద్దు చేశారంటూ వికలాంగులు ఆందోళన చేపట్టారు. సోమవారం వైసిపి విభాగం పులివెందుల నియోజకవర్గ వికలాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బోగస్ పెన్షన్లు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం తొలగిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 20 సంవత్సరాలుగా పింఛన్లు వస్తున్నవారికి కూడా నోటీసులు ఇవ్వడం దారుణమని వాపోయారు. పట్టణంలో 347 మందికి నోటీసులు ఇచ్చారన్నారు. తమ వద్ద సదరం సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ, తామంతా నిజమైన వికలాంగులైనప్పటికీ రద్దు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1న అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ల ఇవ్వాలని ఆర్‌డిఒ చిన్నయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆర్‌డిఒ స్పందిస్తూ రీ వెరిఫికేషన్ చేయించి అర్హులందరికీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించలేని

విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి
- చలో కలెక్టరేట్‌లో ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్

కలెక్టరేట్‌లోకి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్ రవి డిమాండ్ చేశారు. సోమవారం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్నా కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ, విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని తెలిపారు. విద్యారంగం సమస్యలపై కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏవీ అమలు చేయడంలేదని, ఇందులో భాగంగా జిఒ 77 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింర్స్‌మెంట్ బకాయిలు రూ.6400 కోట్ల వెంటనే విడుదల చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ. 3 వేలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకుని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఎస్ఎఫ్ఐగా జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకుని పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. చలో కలెక్టరేట్‌లో భాగంగా కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు గేట్లు ఎక్కే ప్రయత్నం చేశారు, ఈ ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలోఎస్ఎఫ్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోహన్, జెర్మియా, చారి, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అఖిలేష్, మండలనాయకులు రోహిత్,హర్ష గిరి,సాగర్, లోకేష్, యశ్వంత్, డిగ్రీ విద్యార్థునులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి

ధర్నా చేస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, పెన్షనర్స్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ల, ఇపిఎస్-95 పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశంలో పెన్షన్లకు నష్టం కలిగించే ఫైనాన్స్ బిల్లు 2025 పార్లమెంటులో ఆమోదించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా పెన్షనర్లకు నష్టం కలిగించే చట్టం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో 4.5 లక్షల మంది వివిధ యాజమాన్యాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసి పెన్షనర్లుగా ఉన్నారని తెలిపారు. 12వ పిఆర్‌సి కమిషన్ నియమించి మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ.9వేలు కలిపి చెల్లించాలని చెప్పారు. పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్లకు 8వ పిఆర్‌సి కమిషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని చెప్పారు. సీనియర్ సిటిజన్‌లకు రైల్వే ప్రయాణాలలో రాయితీలు పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ధర్నాలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రామమోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, పెన్షనర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప

పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థానాలకు చేర్చాలి అని, అలాగే బాల్య వవాహాలపై అవగాహన కల్పించాలని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మనోహర్, రవితేజ అన్నారు. జిల్లా న్యాయ సేవ అధకార సంస్థ చైర్మన్ డాక్టర్ సి. యామిని, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు సోమవారం కడప నగరం సరోజిని ఎస్‌టి కాలనీలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్సాపథకం బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధానం, గిరిజన ప్రజలలో బాల్య వివాహాలు - చిన్న వయసులోనే గర్భధారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్య హక్కు చట్టం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగలై ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మనోహర్, రవితేజ, రెడ్స్ ఎన్‌జిఒ కో-ఆర్డినేటర్ రవీంద్రనాథ్, సిఎస్‌డబ్ల్యూ పారా లీగల్ వాలంటరీ, గిరిజనులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనాలను కండిషన్‌లో ఉంచాలి

ప్రజాశక్తి కడప అర్బన్

రోజూ చెత్తను శుభ్రం చేసే మున్సిపల్ వాహనాలను కండిషన్‌లో ఉండేలా చూడాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి కోరారు. సోమవారం కార్పొరేషన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ మనోజ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల కమిటీలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంచుపాటి తిరుపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుపాటి శ్రీరామ్, డ్రైవర్ కమిటీ అధ్యక్షులు వడ్లపల్లి శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శి సుంకర కిరణ్, సహాయ కార్యదర్శి ప్రకాష్, ఓబులేసు పాల్గొన్నారు.

ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ప్రతిభ

ప్రజాశక్తి - కడప : ఆలిండియా వన్డే ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో కడప క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా వన్ డే ఓపెన్ చెస్ టూర్నమెంట్ ఈనెల 24న వెంకటగిరిలో ఘనంగా నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి మొత్తం 265 మంది చెస్ క్రీడాకారులు హాజరయ్యారు. వారితో పాటు కడప జిల్లాకు చెందిన 23 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో కడప ఆటగాళ్లు ప్రతిభ కనబరచి పలు విభాగాల్లో విజయాలు సాధించారు. అండర్- 14 బాలికల విభాగంలో సారయు రెండవ స్థానం పొందింది. అండర్ -12 బాలికల విభాగంలో లక్ష్మి మూడవ స్థానం సాధించింది. అండర్-8 బాలుర విభాగంలో అర్హాన్ మూడవ స్థానం పొందాడు. అండర్- 10 బాలికల విభా గంలో అమీనా నాలుగవ స్థానం సాధించింది. మహిళల విభాగంలో సబీహా నాలుగవ స్థానం సాధించింది. ఓపెన్ విభాగంలో భాగత్ 13వ స్థానం పొందాడు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

ప్రజాశక్తి - కడప : కడప నగరంలోని 27వ డివిజన్ గౌస్ నగర్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ మూడవ రోజు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలు ప్రగతి వైపుకు వెళతారని అన్నారు. చాలా మంది అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. కూటమి, వైసిపి ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపి వారిని ఇబ్బందులకు గురిచేశాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, 27వ డివిజన్ ఇన్‌ఛార్జి షామీర్ హుస్సేన్, క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ సంజయ కాంత, గంగయ్య, యూసఫ్, ఫజల్లుల్లా, కరీం, కరిముల్లా, ముబారక్, సిద్దిక్ పాల్గొన్నారు.

పతకం సాధించడం అభినందనీయం

ప్రజాశక్తి - కడప

ఇటీవల బ్యాంకాక్‌లో ఎషియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 57వ మిస్టర్ ఏషియా బాడీ బిల్డింగ్ పోటీలో వంద కేజీలు పైబడి విభాగంలో భారతదేశ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు, ఏలూరు నివాసి కోడూరు పవన్‌కుమార్ సిల్వర్ మెడల్ సాధించాడు. రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన పవన్‌కి కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యూనుస్ బాషా ఆధ్వర్యంలో సోమవారం కేక్ కటింగ్ చేసి పవన్ కుమార్ కి అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులు అసోసియేషన్ చైర్మన్ ఇ.వి కుమార్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ రషీద్, అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి తారిక్, అసోసియేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, రాజా, రమణ, మహబూబ్ బాషా, వివిధ జిమ్ యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి పవన్ కుమార్‌కు అభినందనలు తెలుపుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

నిష్పక్షపాతంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని ఎస్‌పి ఇ.జి. అశోక్‌కుమార్ పేర్కొన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా, అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, డిపిఒ సిబ్బంది నిర్వహించారు. పరిశీలనకు మొత్తం 352 మంది అభ్యర్థులకు గాను 190 మంది సివిల్, ఎపిఎస్‌పి అభ్యర్థులు హాజరయ్యారు. (సివిల్ -143, ఎపిఎస్‌పి -47) అభ్యర్థుల విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికెట్లు ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థుల వద్ద నుంచి మూడు సెట్ల అటెస్టేషన్ పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలను కుణ్ణంగా పరిశీలించామని చెప్పారు. సరైన ధ్రువీకరణ పత్రాలు ఉన్న అభ్యర్థులకే ఉద్యోగం వస్తుందని, ఎవరైనా తప్పుడు పత్రాలు ఉన్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్రాల పరిశీలన అనంతరం, అర్హత ఉన్న అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి బి.రమణయ్య, ఎఆర్ డిఎస్‌పి కె.శ్రీనివాసరావు, ఆర్ఐలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఎంఆర్‌సిని ముట్టడిస్తాం

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప మండల పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 30న ఎంఆర్‌సిని ముట్టడిస్తామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు హెచ్చరించారు. తెలిపారు. సోమవారం ఆర్‌జెడి కార్యాలయంలో ఆర్‌జెడి శామ్యూల్‌ను కలిసి కడప మండల గత ఎంఇఒ వైఖరి పై ఫిర్యాదు చేశారు. మండలంలోని దాదాపు నాలుగు వందల పైబడి ఉపాధ్యాయుల ఇన్కమ్ టాక్స్‌కు సంబంధించి టిడిఎస్ నాలుగు త్రైమాసికాలు పెండింగ్‌లో ఉండడం వల్ల ప్రస్తుతం ఉపాధ్యాయులు ఇ ఫైలింగ్ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. జిల్లాలోని అందరూ డిడిఒలు టిడిఎస్ చేసినప్పటికీ కడప ఎంఇఒ పూర్తి నిర్లక్ష్యంగా వహించి ఉపాధ్యాయులను మనోవేదనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆదాయపన్నుకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి టిడిఎస్ చేయించాల్సి ఉన్నప్పటికీ పూర్తి నిర్లక్ష్యాన్ని వహించడం వల్ల అపరాధ రుసుముతో ఇ ఫైలింగ్ చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యలను పరిష్కరించని పక్షంలో ఈ నెల 30న కడప ఎంఆర్‌సిని ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి పాలెం మహేష్ బాబు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, ఎస్‌టి యు నాయకులు చెన్నకేశవరెడ్డి, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, ఎయిడెడ్ పాఠశాలల నాయకులు బాలశౌరి రెడ్డి, నరసారెడ్డి వైఎస్ఆర్‌పిఎఫ్ నాయకులు రమణారెడ్డి, మున్సిపల్ టీచర్స్ నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

ప్రజాశక్తి-బద్వేలు : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి వరుసగా మూడోసారి వైఎస్ఆర్ కడప జిల్లా హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది అందరూ కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ బృందం తరపున మెమెంటో బహూకరించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మా ణంలో ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వెంకటసుబ్బారెడ్డి సూచిం చారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జి. భారతి, జూనియర్ కళాశాల ఇన్ ఛార్జి ఈ. జకరయ్య, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

29న 'సమీచీనం' పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమల సలీం బాషా కవిత్వీకరించిన 'సమీచీనం' పుస్తక పరిచయ కార్యక్రమాన్ని ఈనెల 29న మధ్యాహ్నం 2.30 గంటలకు కడప ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా కడప ప్రభుత్వ పురుషులకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, 'కవయిత్రి' జి. యల్.లావణ్య, డాక్టర్ జి.వి.సాయిప్రసాద్, సత్తార్ ఫైజి, ప్రత్యేక అతిథిగా అనంతపూర్ ప్రభుత్వ పురుషుల కళాశాల జువాలజీ అధ్యాపకులు జి.ఎల్.ఎన్. ప్రసాద్ విచ్చేయనున్నారని తెలిపారు.

నీటి వనరుల నిర్వహణ పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : 'గ్రౌండ్ వాటర్ రిసోర్స్ మేనేజ్మెంట్ అండ్ ప్లానింగ్ స్ట్రాటజీస్, ఏ జియో స్పేషియల్ అప్రోచ్, వాల్యూం- 1' అనే పుస్తకాన్ని వైవీయూ విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు సోమవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. పుస్తక రచయిత భూగర్భ శాస్త్రం విభాగపు హెడ్ ఆచార్య వంగల సునీత వారి బృందాన్ని అభినందించారు. ఈ పుస్తక రచన పరిశో ధనలో తనతో పాటు బండి మురళీధర రెడ్డి, మన్నల ప్రసాద్, వై. సుదర్శన రెడ్డి, బడపల్లి ప్రదీప్ కుమార్ బాలాజీ ఇటికల ఉన్నారని రచయిత సునీత తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, జియాలజి ఆచార్యులు రఘుబాబు పుస్తక రచయితను అభినందించారు.

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

- పదవుల్లో అందరికీ న్యాయం చేస్తాం : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- కడప అర్బన్ : గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ వరకు టిడిపిని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు. సోమవారం కడప టిడిపి పార్లమెంటరీ స్థాయి సమావేశం హోటల్ హరితలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నామినెడ్ పదవుల్లో కొంత అన్యాయం వాస్తవమేనని అన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని నాయకులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నాయకుడైన జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పటిష్టమైన కమిటీని ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు కోరారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం కార్యక్రమం కడప జిల్లాకు చేరిన సమయంలో విజయవంతంపై అనుమానం కలిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదవులు రాలేదని నిరాశ పడవద్దని పేర్కొన్నారు. అనంతరం కడప ఎమ్మెల్యే మాధవి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్.వరదరాజులురెడ్డి, పార్టీ నాయకులు బిటెక్ రవి, ఎం.లింగారెడ్డి, బచ్చల పుల్లయ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార సంఘం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని కాలువ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ టి.కృష్ణ రెడ్డి, డైరెక్టర్ల ఆకుల గోపినాథ్, వల్లెపు లక్ష్మిదేవి ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం హోటల్ హరితలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన కొత్త పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సేవా సంఘం రైతుల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని సూచించారు. ప్రమాణ సకారం చేసిన వారు మాట్లాడుతూ చైర్ పర్సన్, సభ్యులుగా తమను నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేట్ సుబ్బారెడ్డి, రమణ, తోట వెంకటసుబ్బయ్య, మోడమీద పల్లి సురేష్, రైతులు, సంఘ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన వారితో ఎమ్మెల్యే మాధవి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

హన్సినికి ఎంబిబిఎస్‌లో ఉచిత సీటు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ బద్దెల శ్యాంసుందర్ రెడ్డి రెండవ కుమార్తె హన్సినికి ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీటు లభించింది. 2025 సంవత్సరం నీట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకు సాధించి నారాయణ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీటుతో మొదటి అడుగు వేశారు. మండలంలో ఆమెకు ఫ్రీ సీటు రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

ఇరిగేషన్ డిఇకి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-కడప సిటీ : కడప జిల్లాలోని అన్నమయ్య సబ్ డివిజన్ ఇరిగేషన్ డిఇ మురళీకృష్ణకు ఉద్యోగోన్నతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నీటిపారుదల శాఖలో చేపట్టిన బదిలీల నేపథ్యంలో మురళీకృష్ణ తెలుగంగ ప్రాజెక్ట్ ఆళ్లగడ్డ డివిజన్ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

బలవంతపు భూసేకరణ రద్దు చేయాలి

- జెసికి ఎపి రైతు సంఘం వినతి పత్రం

ప్రజాశక్తి - కడప అర్బన్

జెసికి వినతి పత్రం అందజేస్తున్న దస్తగిరిరెడ్డి

జమ్మలమడుగు నియోజకవర్గంలో పెద్ద ముడియం, మైల వరం మండలాల్లో సోలార్ ప్రాజెక్టుకు రైతుల దగ్గర నుంచి బలవంతపు భూసేకరణ ఆపాలని సోమవారం కడప జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ కల్వటాల గోవిందపల్లి వద్దిరాల తదితర గ్రామాల్లో బలవంతపు భూసేకరణ ఆపాలని 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోలార్ ప్లాంట్ యాజమాన్యం రైతుల దగ్గర బలవంతపు సేకరణ చేయడం, భూములు ఇవ్వకపోతే అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం చాలా దుర్మార్గమని తెలిపారు. లీజు పేరుతో రైతుల దగ్గర తీసుకున్న భూములు తక్షణమే రద్దు చేయాలన్నారు. సోలార్ ప్లాంట్‌లో భూములు కోల్పోతున్న గ్రామాలలో రస్తాలు కూడా ఆక్రమించుకోవడం చాలా అన్యాయమని చెప్పారు. గ్రామాలకు పోయే రహదారులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతుల అనుమతి లేకుండా రాత్రి సమయాలలో బలవంతంగా గుంతలు తీసి స్తంభాలు ఏర్పాటు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. భూములు ఇవ్వని రైతులపై అక్రమ కేసులు బనాయించి జైలులో నిర్బంధించడం సరైంది కాదని తెలిపారు. సమస్యలపై సోలార్ ప్రాజెక్ట్ యాజమాన్యంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని జెసి హామీ ఇచ్చారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్

ప్రజాశక్తి- కడప అర్బన్

కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న మనోహర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీకి పెండింగ్‌లో ఉన్న దాదాపు 5 నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఆప్కాస్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, రామ్మోహన్, సిబ్బంది కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీకి 5 నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సేవా సుప్రీం కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లువ్యవ రిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా 365 రోజులుగాను ఒక్కరోజు కూడా సెలవు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ అప్‌డేట్‌గా కట్టడం లేదన్నారు. రూ.18600 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7 వేల నుంచి రూ.8 వేలకు మించి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. వెంటనే వేతనాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందించి వేతనాలు ఇప్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని, పరిష్కరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

పిల్లల భద్రత కోసం డయల్ 1098

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా 1098 ఫోన్ నంబర్ ఉందని, దీన్ని ఉచితంగా అత్యవసర సమయంలో వినియోగించాలని మైదుకూరు సిడిపిఒ ఎస్.శ్రీదేవి సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చైల్డ్ హెల్ప్ లైన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ అనేది 24 గంటలూ 365 రోజులూ అందుబాటులో ఉంటుందన్నారు. ఆపద సమయంలో ఎక్కడ నుంచైనా ఎలాంటి ఫోన్ నుంచైనా కాల్ చేయవచ్చు అన్నారు. పిల్లల హక్కులను ఉల్లంఘించినప్పుడు, ప్రమాదం ఎదురైనప్పుడు ఈ నెంబర్ వాడవచ్చునని తెలిపారు. బాల కార్మికులుగా ఎవరినైనా గుర్తించినా, బాల్య వివాహాలు నిర్వహించినా, భిక్షాటన చేసిన పిల్లలు కనిపించినా 1098 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పిల్లలపై దౌర్జన్యం, లైంగిక వేధింపులు, శారీరిక మానసిక వేధింపులు నివారించడానికి ఈ టోల్ ఫ్రీ నంబర్ సహాయం చేస్తుందన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, మహిళా పోలీసు, ఉపాధ్యాయులు, ఎఎన్ఎం, ఎడబ్ల్యుడబ్ల్యుఎస్ పాల్గొన్నారు.

దువ్వూరు : దువ్వూరు కెజిబివిలో సోమవారం 1098 చిల్డ్రన్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 1098 చిల్డ్రన్ హెల్ప్ లైన్ గురించి విద్యార్థులకు వివరించారు. వరలక్ష్మి, సౌజన్య, కళావతి, కెజిబివి ప్రిన్సిపల్ ఎం.మల్లీశ్వరి, ఉపాధ్యాయునులు జిఎంఎస్‌కె సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు లింగాల మండల సమావేశం

ప్రజాశక్తి - లింగాల

లింగాల ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, ఉపాధిహామీ, రెవెన్యూ, విద్యుత్, పిఆర్, ఇళ్లు, ఉద్యానశాఖ అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు తమ పూర్తి నివేదికలతో సమావేశానికి తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

శ్రీరాంనగర్‌లో పారిశుధ్య పనులు చేపట్టండి

- మాజీ వార్డు మెంబర్ గాతాల శ్రీను

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె శ్రీరాం నగర్ ప్రాంతంలో పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉందని, అధికారులు పారిశుధ్య పనులను చేపట్టాలని మాజీ వార్డు మెంబర్, వైసిపి నేత గాతాల శ్రీను కోరారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొద్ది రోజులుగా శ్రీరాం నగర్‌లో పారిశుధ్యం చేపట్టక పోవడంతో ఎక్కడ చూసినా డ్రెయినేజీ కాలువలు చెత్తతో నిండిపోయి కనిపిస్తున్నాయని తెలిపారు. పారిశుధ్యంపై పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు అంతా రోడ్లపై ప్రవహిస్తోందన్నారు. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, రోగాలతో అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి పైపులు లీక్ కావడంతో నీరు వృథాగా పోతోందన్నారు. పై తట్టు ప్రాంతాలకు తాగునీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. పారిశుధ్యం పనులు చేపట్టాలని పలుమార్లు అధికారులను కోరినా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల శ్రీరాం నగర్ ప్రాంతంలో ఓచిన్నారి విష జర్వంతో మృతి చెందినా అధికారులు స్పదించక పోవడం దారుణమన్నారు.

దాతల సహకారంతో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ కోరారు. సోమవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో పలువురు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాడుపల్లె దేవళాలు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ శ్రీనివాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లకీసేవలో వీరభద్రుడు

క్రైం కార్నర్

యూ ట్యూబర్ ఆదిశేషుపై దాడి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

యూ ట్యూబర్ సుంకేసుల ఆదిశేషుపై టిడిపి మూకలు దాడి చేశారు. సోమవారం పట్టణంలోని కెనరా బ్యాంక్ సమీపంలో ఉన్న ఒక ఎలక్ట్రికల్ షాప్ దగ్గర దాడి చేసి కారును ధ్వంసం చేశారని ఆదిశేషు తెలిపాడు. దాడిలో తనకు ఎడమ చేయి విరిగినదని, తలకు గాయాలయ్యాయని బాధితుడు పేర్కొన్నాడు. ఆర్.తిమ్మలపల్లె టిడిపి నాయకుడు విశ్వనాథరెడ్డి, అనుచరులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పులివెందుల ఉపఎన్నికల్లో వైసిపి తరుపున ప్రచారం చేసినందుకే దాడి చేశారన్నాడు. అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరాడు. ఎఎస్ఐ సిద్ధార్థకు ఫిర్యాదు చేశాడు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరాడు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఆదిశేషు

రోడ్లపై ఆవులు.. గోశాలకు తరలించరూ..!

రోడ్లపై అడ్డంగా వెలుతున్న గోవులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు పట్టణంలోని ప్రధాన రహదారులపై ఉన్న గోవులను గోశాలలకు తరలించాలని పలువురు సూచిస్తున్నారు. రోడ్లపై ఆవులు తిరుగుతూ అటు వాహనదారులకు ఇటు తోపుడు బండ్ల వ్యాపారులకు ఆటంకంగా మారాయి. వాటి యజ మానులు రోడ్లపై వదలడంతో ఆవులు ద్విచక్ర వాహనదారులకు, ఆటోలకు అడ్డంగా నిల బడుతున్నాయి. ఇవి రోడ్లపై తిరుగుతుంటాయి. ఆహారం దొరకని సమయంలో ఆవులు ఎవరైనా తిని పడవేసిన ప్లాస్టిక్, చెత్త కుండీలలో ఉన్న వేస్టేజ్‌ని తింటున్నాయి. ప్లాస్టిక్‌తో కూడుకున్న వాటిని తినడం వల్ల జీర్ణం కాక కొన్ని అనా రోగ్యంతో బాధపడుతున్నాయి. వాహనాలు వేగంగా పోయే క్రమంలో వాటి మీద ఎక్కిపోయే పరిస్థితి కూడా ఉంది. తద్వారా ఆవులు, ప్రయాణికులకు గాయా లయ్యే పరిస్థితి. రాత్రిపూట గోవులు రోడ్లమీద లేదా రోడ్ల పక్క పడుకోవడం వల్ల దోమలు వాటిపై విలయతాండవం చేస్తూ అనారోగ్యానికి గురి చేయడమే కాక కొన్ని వైరస్‌కు గురవుతున్నాయి. లంపీ స్కిన్ డిసీజ్ లక్షణాలు కొన్ని అవులపై కనపడుతున్నాయి. చర్మంపై గడ్డలు, జ్వరం, నీరసం, తక్కువ ఆకలి వంటి సమస్యలున్నాయి. ఈ వ్యాధి ఈగలు, దోమలు వంటి కీటకాల ద్వారా, సోకిన జంతువులతో ప్రత్యక్ష సంబంధం ద్వారా వ్యాపిస్తుంది. ఎలాంటి ప్రమాదం జరగక మునుపే మున్సిపల్ అధికారులు వాటి యజ మానులకు చెప్పి ఆవులను ఇంటి వద్ద కట్టేసుకునేలా చేయడమా లేక వాటికి యజమానులు లేకపోతే గోశాల వద్ద వదిలేయడమా చేయాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ ఎస్పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - దువ్వూరు

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్పి శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ యూరియా కొరత ఉందని రైతులు అపోహలు పడొద్దన్నారు. యూరియా కొరత లేదన్నారు. అవసరం మేరకే యూరియా తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. యూరియాను ఇతర జిల్లాలకు తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా మళ్లీ రాదనే ఆలోచనలో ఉండి కొందరు రైతులు ఎక్కువగా తీసుకుంటున్నారని ఎస్పి పేర్కొన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎడి కృష్ణమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ అమర్నాథ్‌రెడ్డి, ఎఎస్ఐ భూషణం పాల్గొన్నారు.

నిర్దేశించిన ధరలకే యూరియా విక్రయించాలి

ముద్దనూరు : యూరియా కొరత లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు విక్రయించాలని

మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వరరావు, ముద్దనూరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామమోహన్‌రెడ్డి డీలర్లకు సూచించారు. ముద్దనూరు ఎంపిడిఒ కార్యాలయం సభా భవనంలో సోమవారం ఎడి ఆధ్వర్యంలో ముద్దనూరు వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ముద్దనూరు, కొండాపురం, తొండూరు, సింహాద్రిపురం మండలాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా డిబిటి పద్ధతిలో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలన్నారు. యూరియా కొరత లేకుండా పంపిణీ చేయాలన్నారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం వ్యాపార లావాదేవీలు కొనసాగించాలన్నారు. ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసి పెట్టాలన్నారు. రైతుకు నగదు బిల్లు ఇవ్వాలన్నారు. బయో ఎరువుల గురించి వివరించారు. అనుమతి కలిగిన వాటిని మాత్రమే విక్రయించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కార్యక్ర మంలో సిఐ దస్తగిరి, వ్యవసాయ అధికారులు వెంకటకృష్ణారెడ్డి, కల్యాన్‌కుమార్, రాజు, టెక్నికల్ ఎఒ మధుసూదనరెడ్డి, ఆత్మ బిటిఎం రవికుమార్ రెడ్డి, ఎటిఎం తరుణ్‌కుమార్‌రెడ్డి పాల్గొ న్నారు.

చాపాడు : ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు చేపట్టాలని, అధిక ధరలకు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేస్తామని ఎఒ దేవి పద్మలత హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉన్న వివరాలను పరిశీలించారు. రైతులతో అమ్మక ధరలను అడిగి తెలుసుకున్నారు. బిల్లులను పరిశీలించి, బిల్లులో ఉన్న ధరలనే చెల్లించాలని తెలిపారు. అధిక ధరలకు అమ్మితే తన దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఎఇఒ స్వప్న, రైతులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పోలీస్, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఏడు ఎరువుల దుకాణాల పై తనిఖీలు నిర్వహించగా.. ఆయా దుకాణాల్లో రాయితీ ద్వారా రైతులకు అందే ఎరువులు ముఖ్యంగా యూరియా, డిఎపి, ఎంఒపి, కాంప్లెక్స్‌కు సంబంధించిన అమ్మకాలు, కొనుగోలు వివరాలు పరిశీలించారు. ఆయా ఎరువుల దుకాణదారులు రైతులకు అమ్మిన వివరాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వివిధ కారణాల చేత అక్కడున్న లోపాలను గుర్తించి అందులో ఏడు దుకాణాలకు సంబంధించి సుమారు రూ.47 లక్షలు విలువ చేసి వివిధ రకాల ఎరువులను తాత్కాలికంగా వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, పులివెందుల రూరల్ సీఐ, ఎన్‌వి రమణ, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, స్థానిక ఏఒ చెన్నారెడ్డి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా ఎరువులను విక్రయిస్తున్నట్లు ఫిర్యాదుల అందితే చర్యలు తప్పవని కడప వ్యవసాయ సహాయ సంచారకులు సురేష్‌కుమార్ రెడ్డి, ఎఒ నాగార్జున హెచ్చరించారు. సోమవారం స్థానిక పురుగు మందుల దుకాణాలపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మకాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తాము కొనుగోలు చేస్తున్న ఎరువులకు తప్పక బిల్లులు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామన్నారు. దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఖాజీపేట సీఐ మోహన్ పాల్గొన్నారు.

వేంపల్లె : యూరియా అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి దుకాణదారులపై కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి, సిఐ నర్సింహులు హెచ్చరించారు. సోమవారం వేంపల్లెలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను తహశీల్దార్, సిఐ, వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి తనిఖీ చేశారు. గౌడన్లల్లో ఉన్న స్టాక్ ఎరువులను పరిశీలించి, విక్రయాలకు సంబంధించి రికార్డులను తనీఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు ఉన్నా నో స్టాక్ బోర్డు పెట్టడం చేస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. రైతులు కోరిన ఎరువులు మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదులు ఇవ్వాలని తెలి పారు. రికార్డుల్లో రైతుల వివరాలను పొందుపర చాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల గౌడన్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

అధికారుల నిర్లక్ష్యం.. స్థానికులకు ప్రాణ నష్టం

నీటిని చూపుతున్న సిఐటియు నాయకులు

పజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి నీళ్ల వదిలినప్పుడల్లా ఏదోక కారణంతో నిత్యం మరణాలు సంభవిస్తున్నాయని, ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని సిఐటియు జమ్మలమడుగు కార్యదర్శి దాసరి విజయ్ తెలిపారు. సోమవారం సిఐటియు నాయకులు మైలవరం, వేపరాల పెన్నా నది పరిసరాల్లో పర్యటించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం వేపరాల గ్రామానికి చెందిన ఓ రైతు విద్యుద్ఘాతానికి బలి అయ్యాడన్నారు. రైతు మరణానికి సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పెన్నా నదిలో ఉధృతంగా పారుతున్నా సంబంధిత విద్యుత్ అధికారులు నీటిలో సైతం విద్యుత్‌ను ఆఫ్ చేయకుండా అలాగే కొనసాగించారన్నారు. తన పొలానికి నీటిని అందించాలని పెన్నా నదిలో ఉన్న తన మోటర్‌ను వేయాలని నీటిలోకి వెళ్లి స్టార్టర్‌ను పట్టుకోవడంతో కరెంటు షాక్ కొట్టిందన్నారు. వేపరాల, దొమ్మర నంద్యాల పెన్నా నదిలో ఉన్న బోర్లతో స్థానిక రైతులు పదుల ఎకరాలలో సాగు చేసుకుంటున్నారని తెలిపారు. రైతులకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఏటికి నీళ్ల వదలడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని తెలిపారు. పెన్నా నదికి నీళ్ల వదిలిన మొదటి రోజే కన్యతీర్థం నుండి ప్రొద్దుటూరు వెళుతున్న కారు వరదలో చిక్కుకోవడం అందరికీ తెలి సిందేనని పేర్కొన్నారు. పది రోజుల క్రితం జమ్మలమడుగు పెన్నా నది బ్రిడ్జి వద్ద ఈతకు వెళ్లి ఇద్దరు మరణించారు. ఇప్పటికైనా పోలీస్, రెవెన్యూ, నీటి పారుదల శాఖ, ఎలక్ట్రిసిటీ శాఖలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. కార్యక్రమంలో హుస్సేన్ వలి, దివాకర్ బాబు, మోష పాల్గొన్నారు.

చెత్తకుండీని తొలగించండి : సిపిఎం

జమ్మలమడుగు అన్న క్యాంటీన్ పక్కన ఉన్న తొర్రివేముల ఆటో స్టాండ్ వద్ద చెత్త కుండీని తొలగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు సూచించారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద ఉన్న చెత్తకుండీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ కుండీ చెత్తతో నిండడంతో దుర్వాసన ఎక్కువగా వస్తుందన్నారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేయలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు తొర్రివేముల ఇతర ఆటోలో ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూని యన్ నాయకులు పాల్గొన్నారు.

పి.బొమ్మేపల్లెకు రోడ్డు వేయాలని జెసికి వినతి

జమ్మలమడుగు మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి గ్రామానికి రోడ్డు వేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ జెసిని కోరారు. ఆ మేరకు సోమవారం ఆయన కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాఫిర్యాదుల వేదికలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ముద్దనూరు రోడ్డులో కొత్తరోడ్డు నుంచి పి.బొమ్మేపల్లి గ్రామానికి రోడ్డు చాలా ఇరుకుగా ఉందన్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. దారిలో కొండ ఎత్తుగా ఉండడంతో ఆటోలు, వాహనాలు కొన్ని సార్లు ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కొండ ఎత్తు తగ్గించడమా లేక రోడ్డు ఎత్తు పెంచడమో చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తరణ, కొత్త తారు రోడ్డు వేయాలని ఆయన కోరారు.

వ్యర్థ పదార్థాల నుంచి రక్షించండి

ఆర్‌డిఒతో మాట్లాడుతున్న యురేనియం బాధిత ప్రజలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

యురోనియం కర్మాగారం వల్ల వచ్చే వ్యర్థ పదార్థాల నుండి ప్రజలను రక్షించాలని వేముల మండలం కేకే కొట్టాల గ్రామ ప్రజలు ఆర్‌డిఒ చిన్నయ్యను కోరారు. ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వారు ఆర్‌డిఒతో చర్చించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ టెయి లింగ్ పాండ్ వల్ల గ్రామంలో మహిళలకు, ప్రజలకు ఎక్కువగా ఆరోగ్య సమ స్యలు వస్తున్నాయని తెలిపారు. పశువులకు చర్మవ్యాధులు, అంటువ్యాధులు, కీళ్లు క్యాన్సర్‌తో బాధపడుతున్నాయని వివరించారు. భూగర్భ జలాలు కలుషితమై పంట కూడా రాకుండా పోతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.

కలెక్టర్‌ను కలిసిన బీటెక్ రవి, జడ్‌పిటిసి లత

కలెక్టర్‌ను కలిసిన జడ్‌పిటిసి లత, బీటెక్ రవి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను పులివెందుల జడ్‌పిటిసి లత, టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పులివెందుల ప్రజలకు తాగునీటి సౌకర్యం, గృహ నిర్మాణాలు, నివాస అవసరాల నెరవేర్పు, రహదారుల అభివృద్ధి, కనీస వసతుల విస్తరణ వంటి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని బీటెక్ రవి తెలిపారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి : జడ్‌పిటిసి లత

సిఎం సహాయ నిధి పేదల పెన్నిధి అని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆమె సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పులివెందుల నియోజకవర్గానికి చెందిన 212 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వైద్య సహాయానికి సిఎం చంద్రబాబు అందించిన నిధులు సకాలంలో చేరేలా కృషి చేసిన బిటెక్ రవికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలకృష్ణ సేవలు తెలుగు వారికి గర్వకారణం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే గోల్డ్ ఎడిషన్‌లో లిఖించడం భారతదేశానికి గర్వకారణమని మండల టిడిపి సీనియర్ సందుల నాగశివారెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టేం శ్రీరాముల యాదవ్, మండల ఐటీడీపీ అధ్యక్షులు చిత్రాల ఏసుపాదం, టిడిపి నాయకులు లక్కు పుల్లారెడ్డి, శ్రీనివాసపురం కృష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బసవతారక కేన్సర్ ఆసుపత్రి ద్వారా సామాజిక సేవకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించడం సంతోషకరమన్నారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత కూడా కావడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. సినీ రంగంలో ఎన్నో అద్భుత విజయాలు సాధించి, రాజకీయ రంగంగా ఎంతో ప్రజలకు సేవ చేస్తూ ఎన్టీఆర్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారని వారన్నారు.

మాట్లాడుతున్న కుడా అధికారులు

జిఒ 134 ప్రకారం ఎస్‌ఆర్‌ఎస్ ఉపయోగించుకుంటే మేలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో అనధికారిక లే అవుట్లు/ప్లాట్ల స్థలాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 134 జిఒ ప్రకారం ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కడప పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ప్రణాళిక ఎపిఒ అసిఫ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్లో పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జూన్ 30లోపు అనధికారిక వెంచర్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగిన స్థల యజమానులు మాత్రమే అర్హులుగా ఉంటారన్నారు. 90 రోజుల్లోగా లైసెన్డ్ కలిగిన ప్లానర్స్ లేదా వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదుకు గడువు ఉందన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎంపిడిఒ, జెపిఒ శారదాంబ పాల్గొన్నారు.

రైతు మిత్ర గ్రూప్‌లకు డ్రోన్‌లను పంపిణీ చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

రాయితీతో రైతులకు డ్రోన్ పరికరాలు

ప్రజాశక్తి - వేముల

మండల పరిధిలోని వి.కొత్తపల్లి, చాగలేరు గ్రామంలో 80శాతం రాయితీతో మండల వ్యాప్తంగా సోమవారం రైతు సేవా కేంద్రం వద్ద రెండు డ్రోన్ పరికరాలను లబ్ధిదారులకు సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఏఒ జిపి ఓబులేసు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికను రైతులకు మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతో రూ.10 లక్షల విలువ చేసే డ్రోన్లను 80 శాతం రాయితీతో ప్రభుత్వం రైతులకు అందిస్తోందని తెలిపారు. సిహెచ్‌సి గ్రూప్ బాలాజీ, శ్రీఆంజనేయ స్వామి రైతు మిత్ర గ్రూప్ సభ్యులకు ఈ రెండు కంపెనీల 2 డ్రోన్‌లను అందించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పేర్ల శేషారెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగిరెడ్డి, ఏఈఓ సురేష్, విహెచ్ ఈ ఇంతియాజ్, కిషోర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలు అవసరం

- ఎస్‌బిఐ మేనేజర్ కె.రాజవంశ వర్ధన్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ప్రస్తుత నిత్యజీవితంలో డిజిటల్ లావాదేవీలు ఎంతో అవసరమని ఎస్‌బిఐ మేనేజర్ కె.రాజవంశ వర్ధన్ తెలిపారు. సోమిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం-3లో సోమవారం హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్స్‌పై పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రతి ఒక్కరూ ఆర్థిక లావాదేవీలు కొనసాగించడమే ఆర్థిక అక్షరాస్యతకు మూలమన్నారు. డిజిటల్ లావాదేవీలు పట్ల అప్రమత్తంగా ఉంటూ, సైబర్ ఆర్థిక నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏపీజీబీ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ జి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తూ మీ బిడ్డలకు ఎడ్యుకేషన్ రుణం ద్వారా ఉన్నత చదువులు చదివించి, జీవితంలో స్థిరపడాలని కోరారు, హెల్త్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ కె.ఉదయ్‌కుమార్ మాట్లా డుతూ పొదుపు మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హెర్డ్స్ సంస్థ అధ్యక్షుడు పి.కృష్ణయ్య యాదవ్ పలు సూచనలు చేశారు. రాట సంస్థ కళాకారులు సైబర్ క్రైమ్స్ పై పాటల ద్వారా అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లి పంచాయతీ వెల్ఫేర్ అధికారి పీరయ్య, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

NAME AND DOB CHANGE

గత నా పాస్‌పోర్ట్‌లో KAMALAPURAM ENAYATHULLA, S/o Shaik Kamalapuram Fakruddin Saheb పాస్‌పోర్ట్ నెంబర్: K9197734, D.O.B.:01/04/1968 ప్రస్తుతం నా పేరును **SHAIK KAMALAPURAM INAYATHULLA,** S/o Shaik Kamalapuram Fakruddin Saheb, **D.O.B.:03/09/1979** గా మార్చబడింది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
ఏడివిటి ఫీచర్ - కమలాపురం
మంగళవారం 26-08-2025

అక్షర యజ్ఞంలో మరో అడుగు

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 1945లో దినపత్రికగా ఎదిగింది. ఈ గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై "ప్రతి అక్షరం ప్రజల పక్షం" నినాదంతో 45వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం ఇది. పత్రిక ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 10 కేంద్రాల నుండి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు

అద్దెభవనంలో సాగింది. అనంతరం రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మించిన సొంత భవనంలో 2020 నవంబరు 6వ తేదీ నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

" ప్రతి అక్షరం - ప్రజల పక్షం " అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

జంపాల నరసింహారెడ్డి
ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్
కమలాపురం, కడప జిల్లా.

ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గమనిక : ఇక్కడ లభించని స్పెషాలిటీ సర్వీసెస్ మరియు సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ మన తెలుగు రాష్ట్రాల్లో డా॥ ఎన్.టి.ఆర్.వైద్య సేవల పథకం ద్వారా గుర్తించబడిన టీచింగ్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లభించును.
వివరాలకు సంప్రదించండి : 9533906248, 8121217102.

డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ద్వారా మా హాస్పిటల్ నందు ఈ క్రింది విభాగాల్లోని జబ్బులకు ఉచితంగా చూడబడును.

* క్రిటికల్ కేర్ విభాగము
* పాలిట్రామ విభాగము
* జనరల్ మెడిసిన్ విభాగము
* జనరల్ సర్జరీ విభాగము
* స్త్రీ మరియు ప్రసూతి విభాగము
* చిన్న పిల్లల విభాగము
* ఊపిరితిత్తుల విభాగము
* చెవి,ముక్కు మరియు గొంతు విభాగము
* ఎముకల మరియు కీళ్ళ విభాగము
* కంటి విభాగము చర్మ వ్యాధుల విభాగము

FATHIMA INSTITUTE OF MEDICAL SCIENCES
Approved & Recognised by NMC-New Delhi, Affiliated to NTRUHS,Vijayawada, A.P.
Ramarajupalli (V&P), Pulivendula Road, Kadapa-516 003, Ph: 08562-200505,
Email: fims.kadapa.ap@gmail.com.

ఇత్తడి పరిశ్రమ అంటే.. వనిపెంటనే

- చేనేత తరహాలో సబ్సిడీ మంజూరు చేయాలంటున్న కార్మికులు
- వడ్డీ లేని రుణాలిచ్చి ప్రోత్సాహించాలని వినతి

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్రంలోనేకాక, ఇతర రాష్ట్రాల్లో కూడా ఇత్తడి పరిశ్రమకు పెట్టిందిపేరు మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామం. ఈ గ్రామం ఇత్తడి పరిశ్రమకు పుట్టినిల్లు. కళా నైపుణ్యం ఉన్న కళాకారులు తమ చేతి వృత్తిని నమ్ముకుని ఇంటి వద్ద ఉంటూ ప్రాచీన కళలకు జీవం పోస్తున్నారు. అయితే ప్రభుత్వ పరంగా వీరికి ఎలాంటి ఆదరణ లభించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి హయాంలో ఇత్తడి కళారూపాల తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని వనిపెలంటలో ప్రభుత్వ నిధులతో నిర్మించారు. కొంతకాలం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక నమూనాలు తయారు చేసేలా కళాకారులకు శిక్షణ ఇప్పించారు. ప్రస్తుతం కళాకారులకు ఎలాంటి భరోసా ప్రభుత్వం నుంచి అందడంలేదు. క్రీ.శ.17వ శతాబ్దం నుంచి ఇత్తడి పరిశ్రమ ఈ ప్రాంతంలో కొనసాగుతున్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. కంసాలి తెగలకు చెందిన వారు ఇత్తడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగించేవారు. అందుకే ఈ ప్రాంతాన్ని కంసాల వానిపెంటగా పిలువబడేది. తర్వాత కాలానుగుణంగా ప్రస్తుతం ఒనిపెంటగా పిలువబడుతోంది. అయితే

ఇక్కడ నేడు అన్ని కులాల వారు ఇత్తడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం 200 కుటుంబాలకు పైగా ఈ ప్రాంతంలో ఇత్తడినే జీవనాధారంగా కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉపాధి సన్నగిల్లడంతో కొందరు కళాకారులు ఇతర జిల్లాలకు వలస వెళుతున్నారు. మిగిలిన వారు స్థానికంగా ఉన్న డిమాండ్ ఆధారంగా పని చేసుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ఆధునిక పద్ధతులు, వినియోగదారుని ఆకర్షించే రీతిలో కళాఖండాల తయారీపై ప్రత్యేక శిక్షణ పొంది ఫ్లవర్ వాజ్, ఫ్రూట్ ట్రే, కడాయి, ఫ్రూట్ బెల్, గజ స్తంభాలు, వంటింటి సామాన్లు, రాగి బాటిల్ వంటి 130 రకాల సామగ్రి తయారీకి శిక్షణ పొందారు. దేశ, రాష్ట్ర స్థాయిలో జరిగే ఎగ్జిబిషన్‌లలో వనిపెంట ఇత్తడి కళారూపాలు ప్రదర్శనలు నిత్యం కనిపిస్తుంటాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తయారీ, ప్రదర్శన కేంద్రంలో వివిధ రకాల వస్తువులను చూడవచ్చు. గతంలో మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ ఇవ్వడంతో కళాకారులకు వృత్తిపరంగా ఆదరణ ఉంది. అయినా ఆర్థిక ఇబ్బందులు తప్పడంలేదని కళాకారులు పేర్కొంటున్నారు. లాక్‌డౌన్ కాలంలో ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా కుటుంబాలు అప్పులు తెచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఇత్తడి కళాకారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చేనేత కళాకారులకు ప్రభుత్వం అందించే పథకాలను తమకు కూడా వర్తింపజేయాలని కళాకారులు కోరుతున్నారు. వ్యక్తిగత వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇత్తడి కిలో రూ.650, రాగి రూ.800తో కొనుగోలు చేస్తున్నారు. వీటిపై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే కొంత ఉపయోగకరంగా ఉంటుందని సూచిస్తున్నారు.

వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

వనిపెంట ప్రాంతంలో వందలాది కుటుంబాలు ఇత్తడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయి. కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయారు. సరైన ఉపాధి లేక కళాకారులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కళాకారులకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి. చేనేత పరిశ్రమకు అందజేస్తున్న ప్రోత్సాహకాలను ఇత్తడి కళాకారులకు వర్తింపజేసి ఆదుకోవాలి.

- ఎఫ్‌ఎమ్ ఇస్మాయిల్, ఇత్తడి పరిశ్రమ అభివృద్ధి సొసైటీ ప్రెసిడెంట్, వనిపెంట

పర్యాటకుల కేరాఫ్ అడ్రస్ ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట

ప్రజాశక్తి - వల్లూరు

మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట పర్యాటకుల సందడితో కళకళలాడుతుంది. ఆదినిమ్మాయపల్లి డ్యామ్‌లోకి కుందు, పాపాగ్ని నది నీరు వచ్చి చేరడంతో అక్కడి వాతావరణం పచ్చని పొలాలతో ఆహ్లాదకరంగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట సందర్శకులతో కిటకిటలాడుతుంది. నీటి అలలతో శోభాయమానంగా మారింది. పర్యాటకులకు ఎంతో మంది సందర్శిస్తున్నారు. విరామ సమయాలలో కుటుం బాలతో కలిసి విడిది ఏర్పాట్లు చేసుకుని వివిధ రకాల వంటకాలతో, ఆటపాటలతో ఆనందంగా గడుపుతుంటారు. అక్కడ నీటి ప్రవాహంలో పిల్లలు పెద్దలు చిందులేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఒకవైపు జాలర్ల చేపల వేట మరోవైపు పర్యాటకుల సందడి కన్నుల విందుగా మారిన ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట జాలర్లకు ఉపాధి కల్పన దొరకడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా చేపల వేటలో నిమగ్నమై ఉన్నారు. పుష్పగిరి పుణ్యాక్షత్రానికి దగ్గరగా ఉండడం వల్ల ఆనకట్ట కు వచ్చిన వారు గుడిని సందర్శించి వెళ్తుంటారు. పురాతన ఆనకట్ట అయినందున ప్రత్యేకతను సంతరించుకుంది. చుట్టుపక్కల ప్రాంతం అంతా పచ్చని అందాలతో కూడుకొని ఉంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా నీటిలో కేరింతలు కొడుతూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి వచ్చి కుటుంబ సభ్యులంతా ఎంతో ఆహ్లాదకరంగా వనభోజనాలు చేస్తారు.

సోషల్ మీడియా...భిన్న ధోరణలు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందు బాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారు చేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమ కనుకూలంగా మలుచు కోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగిం చుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో

ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద ముఠాలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది. ◆

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవం

" ప్రతి అక్షరం- ప్రజల పక్షం " అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 45 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

ప్రొ॥ కె. హరినారాయణ
కె.హరినారాయణ ఫర్టిలైజర్స్
వల్లూరు

ప్రకృతి సోయగం... శివరూపం

కార్తీక మాసోత్సవాల్లో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఖాజీపేట

ప్రకృతి దైవం అందించిన ప్రసాదమైతే ఆ ప్రకృతి నడుమే శివరూపం పరువసించిపోతుంది. పచ్చని ఎత్తైన కొండల మధ్య నాగ సర్పంలా మెలికలు తిరిగిన మెట్లు భక్తులకు మైమరిపిస్తూ అక్కడి దృశ్యాలు కనువిందుచేస్తున్నాయి. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని నాగనాధేశ్వర స్వామి కోనలో ఈ దృశ్యాలు భక్తుల మదిని దోచుకుంటున్నాయి. ఖాజీపేట నుండి 3 కిలో మీటర్ల దూరంలో ఈ పుణ్యక్షేత్రం ఉంది. ఈ కోనకు పురాతనమైన చరిత్ర ఉన్నట్లు స్థానికులు చెపుతుంటారు. శ్రీ నాగనాధేశ్వర స్వామిని దర్శించుకోవాలంటే 900 మెట్లు ఎక్కి కొండపైకి చేరుకోవాలి. కొండపైభాగంలో కోనేరు వుంది. ఇక్కడ స్వయంగ శివలింగం వెలసినట్లు పురాణాలు చెపుతున్నాయి. స్వామి వారి ప్రక్కనే అమ్మవారి మూలవిరాట్ ఉంది. పిల్లలు లేని వారు చన్నీటి స్నానం చేసి వరపడితే పిల్లలు కలుగుతారనే నమ్మకం భక్తుల్లో ఉంది. యేట కార్తీక మాస సోమవారాల్లో జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుంటారు. రావులపల్లెకు చెందిన క్రీ.శే.గంగవరం రామిరెడ్డి ఆ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. తదనంతరం ఆయన మనువడు ఆలయ కమిటి ఛైర్మన్ ఆదినారాయణ రెడ్డి అభివృద్ధికి తోడ్పడుతున్నారు. శ్రీ.శే. గంగవరం రామిరెడ్డి జ్ఞాపకార్థం ఇక్కడికి విచ్చేసే భక్తాదులకు రెండు సోమవారాలు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే మరో రెండు వారాలు భక్తుల నుంచి సేకరించిన విరాళాలతో అన్నదానాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఖాజీపేట నుండి శ్రీ నాగనాధేశ్వరస్వామి కోనకు చేరేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడమే కాక ఆటోల సౌకర్యం కూడా ఉంటుంది.

నాగేశ్వరుని మూలవిరాట్

కొండపైకి బారులు తీరిన భక్తులు (ఫైల్)

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 45 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవం

Dr. K SREENIVASULU
M.A., M.Phil.,Ph.D., B.Ed.,
HEAD MASTER, ZPH SCHOOL, VALLUR.

ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి

అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.'ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. 1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాతవాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహి స్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేపి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమా రుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు

పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. ◆

వృత్తి టీచర్.. ప్రవృత్తి వైద్యం

రెండు రంగాల్లో రాణిస్తున్న శోభన్‌బాబు

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఎస్. శోభన్‌బాబు విద్యార్థి దశ నుంచే తన తండ్రి ఎస్‌డి హుస్సేన్ ఇంటి వద్ద చేస్తున్న ఆర్‌ఎంపి వైద్యంలో సహాయకుడిగా ఉండేవారు. చదువులో రాణిస్తూ ఎంఎస్సీ, బీఈడి పూర్తి చేసిన శోబన్‌బాబు 1999 డిఎస్‌సిలో ఉద్యోగం పొందారు. దువ్వూరు మండలం చిన్న సింగనపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు. అనంతరం బదిలీపై చాపాడు మండలం రాజుపాలెం ప్రాథమిక పాఠశాలకు వచ్చారు. రాజుపాలెం గ్రామానికి తన సొంత ఊరు తిప్పరెడ్డిపల్లెకు కేవలం 2కిలోమీటర్లు దూరం. దీంతో ఖాళీ సమయంలో ఆర్‌ఎంపిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. తిప్పిరెడ్డిపల్లెతోపాటు రాజుపాలెం, వెదురూరు, అనంతపురం, నక్కలదిన్నె, నరహరిపురం గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఎస్.శోభన్‌బాబు ఓ వైపు విద్యార్థులకు పాఠాలను బోధిస్తూ.. మరోవైపు తన తండ్రి నుంచి నేర్చుకున్న వైద్యం చేస్తూ అక్కడి ప్రజలు ఆదరాభిమానాలు పొందు తున్నారు. పాఠశాలకు, సొంత గ్రామంలో చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందిస్తూ తన దాతృత్వాన్ని కూడా శోభన్‌బాబు చాటుతున్నారు.



అక్షరాయుధ యోధుడు మోటూరు హనుమంతరావు

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలం పాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతం త్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉపనాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్ధశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై

పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నగ్జలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉద్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగష్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

- తెలకపల్లి రవి.

ఆరోగ్య ప్రదాయిని కెపి ఉల్లి

- శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- సాగులో రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- విస్తారంగా కెపి ఉల్లి సాగు

ప్రజాశక్తి–చాపాడు

మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని పలు మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగు అయ్యే కెపి ఉల్లి పలు రోగాలను నయం చేసే గుణాన్ని కలిగి ఆరోగ్య ప్రదాయినిగా పేరు గాంచింది. రాయలసీమలోని కడప–కర్నూలు జిల్లాలో ప్రత్యేకంగా పండే కెపి ఉల్లి పాయ లకు ఈశాన్య ఆసియా దేశాలలో మంచి గిరాఖీ ఉంది. వీటిని సింగపూరు, మలేషియా, శ్రీలంకా దేశాలకు ఎగుమతి చేస్తారు. మన దేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగు మతి అవసరాలకు పండించే కెపి ఉల్లి పాయలకు వ్యత్యాసం ఉంది. కెపి ఉల్లి పాయలు 30–30 సెంమీ వ్యాసంతో ముదురు గులాబి రంగులో ఉండి ఎక్కువ ఘాటును కలిగి ఉంటాయి. కెపిఉల్లి శాస్త్రీయ నామం అల్లియం సేప. పరిశోధక నామం అగ్రిపౌండ్‌రోజ్, ప్రాంతీయ నామం ఎర్రగడ్డ, కెపి ఉల్లిపాయ.

ఉపయోగాలు: గుండె జబ్బుల నివారణకు, లోబిపి, కోలెస్ట్రాల్ తగ్గించడానికి, రోగ నిరోధక శక్తిని పెంచడానికి అవసరమైన 25 సమ్మేళనాలు కెపి ఉల్లిలో ఉన్నాయి. కెపి ఉల్లిపాయ ముక్కలను దిండు కింద పెట్టు కుంటే నిద్రిస్తే ఇన్‌సోమ్నియా (నిద్రలేమి) నివారణకు సహాయపడుతుందని చెబుతారు. ఉదర కోశ వ్యాధుల నివారణకు సల్ఫర్, క్వెర్సిటీన్ అనే రెండు సమ్మేళనాలు బలమైన యాంటి ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. థ్రోంబోసిస్‌ను నివారిం చడానికి హైపర్ టెన్షన్‌ను తగ్గించడానికి వినియో గిస్తారు. సాధా రణ ఉల్లిపాయలోనే అనేక రకాల ఔషధ లక్షణాలు ఉన్నప్పటికీ కెపి ఉల్లి కొన్ని ప్రత్యేక రసాయనాలను కల్గి ఉండటంతో ఔషధవర ప్రసాదినిగా విదేశీయులు భావిస్తున్నారు. విదేశీ కంపెనీలు ఈ ఉల్లిపాయలతో స్టేక్ సాస్‌ను, క్యాపుల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్నారు.

బ్రిటీస్ పాలనా కాలంలో కడప సమీపంలోని క్రిష్ణాపురం రైల్వేస్టేషన్ నుంచి చెన్నైకి ఉల్లి పాయలను సరఫరా చేసేవారు. అందుకే వీటికి కెపి ఉల్లి అని పేరు వచ్చింది. బెంగుళూరు రోజ్‌గా పిలువబడే ఇదే రకం ఉల్లి పాయలను బళ్ళారి, కోలార్ జిల్లాలోను పండిస్తారు. చెన్నై నుంచి ఓడల ద్వారా ఈశాన్య దేశాలకు ఎగుమతి అవుతు న్నాయి. జిల్లాలో మైదుకూరు కేంద్రంగా సాగయ్యే ఈ ఉల్లి వ్యాపారం వంద ఏళ్ళకు పైగా సాగుతోంది. ప్రపంచంలోనే పేరు పొందిన కెపి ఉల్లికి మైదుకూరు ప్రాంతంలో శాశ్విత కోనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు దళారులు చెప్పిన రేటుకు సరుకు అమ్ముకుని నష్టాల బాటలో నడుస్తున్నారు. రెండు మూడేళ్ల పాటు సాగు చేసిన రైతు తిరిగి ఉల్లి సాగు వైపు వెళ్ళాలంటే భయప డుతున్నారు.

ఇందుకు ప్రభుత్వ నిర్లక్షమే ప్రధాన కారణం. మైదుకూరు, దువ్వూరు మండ లాలలో సుమారుగా అయిదు వేల ఎకరాలకు పైగా సాగు చేసే ఉల్లి పంట ప్రస్తుతం రెండు, మూడు వేల ఎకరాలకు పడిపోయింది. కెపి ఉల్లి చరిత్రను పరిశీలిస్తే అన్యాయం ఎంతగా జరుగుతుందో అర్థమౌతుంది. స్థానిక దళారులు రైతుల వద్ద సాధారణ ధరలకు కోనుగోలు చేసి చెన్నైలో టెండర్ పద్ధతిలో మారుబేరానికి అమ్ముకుంటు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర దేశాల్లో ఎంతో గిరాఖీ ఉన్న ఈ కెపి ఉల్లికి స్థానిక ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రం శూన్యం. మైదుకూరులో శాశ్విత కెపి ఉల్లి కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నో ఎళ్ళుగా రైతులు కోరుతున్నా, అది అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. రైతులు దళారుల చేతిలో ప్రతి ఏడాది తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఉల్లి సాగు మరింత పెరిగే అవకాశాలున్నాయి. ప్రభుత్వం వెంటనే కెపి ఉల్లికి గిట్టుబాటు కోసం మార్క్‌ఫెడ్ కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మైదుకూరు ప్రాంతంలో రైతులు ముఖ్యంగా పసుపు, వరి, టమోట, పచ్చిమిరప, కాయ గూరలు పండిస్తున్నారు. దిగుబడి బాగా వచ్చిన సందర్భంలో ధరలు లేక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు పంటను నిల్వ చేసుకునే శీతల గిడ్డంగులు, స్టోరేజి కేంద్రాలను ప్రభుత్వ ఆధినంలో ఏర్పాటు చేస్తే రైతులకు ప్రోత్సాహంగా ఉంటుంది.

పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ధ్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు.

సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా

తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు–అనుభవాలు'లో పేర్కొన్నారు.

కళలకు నిలయం పార్వతీనగరం

పచ్చదనం.. గ్రామ కట్టుబాట్లు ప్రత్యేకత

యక్షగాన వేశాధారణలో పార్వతీనగర్ కళాకారులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు సమీపంలో వెలసిన పార్వతీనగరం వివిధ రకాల కళాకారులతో నిత్యం కళకళ లాడే గ్రామం. అక్కడి గాలి, నీరు, ఆటపాటల్లో కళాపరాగం పరిమళిస్తూ ఉంటుంది. కళ అక్కడి జనాన్ని కలిపి ఉంచే దండలో దారం. కళామతల్లి మెడలో ఆ గ్రామం ఓ పూలహారం. ముఖానికి రంగు పూసుకుని ఊరూరా తిరిగే భాగవతులకు పాలకులు ఒక పల్లెను రాసివ్వడం చరిత్రలో కనిపిస్తుంది. అదే కూచిపుడి. యక్షగానం లేదా వీధి నాటకం ఉచ్ఛదశలో ఉండి, ప్రభువుల కటాక్షవీక్షణాలకు నోచుకుంటున్న కాలంలో జరిగిన అరుదైన ఘటన అది. కడప జిల్లా మైదుకూరుకు రెండు కిలోమీటర్ల దూరంలో కర్నూలు-కడప జాతీయ రహదారి పక్కగా ఉంటుంది పార్వతీనగరం. ఈ గ్రామంలో పూర్తిగా కళాకారుల కుటుంబాలే నివశిస్తున్నాయి. పగటివేశాలు, హరికథలు, బుర్రకథలు వంటి పలు కళా ప్రక్రియలు చేపట్టి రాయలసీమ నలుమూలలా విస్తరించిన కళాకారులందరూ ఒకే సమూహమై పార్వతీనగరంలో స్థిరపడ్డారు. జీవితం కోసం నమ్ముకున్న కళను ప్రదర్శిస్తూ జీవనం సాగిస్తున్న కళాకారులందరిని ఒకేచోటకు చేర్చడం.. వారి కోసం ఓ గ్రామాన్ని ఏర్పాటు చేసుకోవడం చిన్న విషయం కాదు. ఒక అధికార వ్యవస్థ చేయగలిగిన ఈ మహత్తర కార్యాన్ని ఓ వ్యక్తి చేసి చూపించారు. కొండపల్లి వీరభద్రయ్య అనే కళాకారుడు ప్రత్యేక చొరవతో పార్వతీనగర్ కళాకారుల సంఘం స్థాపించి రాష్ట్రంలోనే గ్రామానికి, కళాకారులకు ఒక స్థానాన్ని కల్పించారు. రెండు దశాబ్ధాల కృషి అనంతరం ఆయన ఈ గ్రామాన్ని ఏర్పాటు చేశారు.

స్వశక్తిమీదే నమ్మకం..

తమకంటూ ఓ స్వప్నాన్ని తమదైన ఓ స్వర్గాన్ని ఆవిష్కరించుకోవడానికి ఇక్కడి కళాకారులు ఎవరిని దేబిరించలేదు. వీరభద్రయ్య వ్యవస్థాపక అధ్యక్షునిగా 1985లో పార్వతీనగర్ కళాకారుల సంఘం ఏర్పడింది. ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండా సొంత డబ్బుతో ఎవరి స్థలాలు వారే కొనుగోలు చేసుకొని ఇళ్లు కట్టుకున్నారు. ఓ సంఘటిత శక్తిగా అనతి కాలంలోనే స్థిరపడ్డారు. ఒకరి అనుభవంతో మరోకరు పదును పెట్టుకుంటూ తమతమ కళా రూపాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా అందిస్తూ వచ్చారు. రేడియో, టివి, ఇతర స్టేజీ ప్రదర్శనల ద్వారా వచ్చే పారితోషికంలో ఖర్చులు మినహాయించి తమ గ్రామం అభివృద్ధికి కళాకారులు సాయపడుతున్నారు. సేకరించిన విరాళాలు, పారితోషికాలలో మిగుల్చుకున్న ధనంతో తమ గ్రామంలో చక్కటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నారు. రిహార్సల్స్ షెడ్లు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. వ్యక్తిగత ప్రదర్శనల ద్వారా సంపాందించే ఆదాయంలో ఒక శాతం సంఘానికి పన్నుగా వీరు చెల్లిస్తుంటారు.

గత చరిత్ర ఘనం..

తెలంగాణ జంగమదేవరుల వంశీకులైన పార్వతీనగర్ కళాకారుల ప్రాచీన చరిత్ర ఆసక్తి కరంగా ఉంటుంది. గ్రామంలో కొండపల్లి, యడవల్లి వంశీకులు సుమారుగా 70 కుటుంబాల వారు ఉన్నారు. వీరి పూర్వీకులు మహబుబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు. యడవల్లి వారిది కామధేనుపల్లె, కొండపల్లి వారిది గత్పాంతరం గ్రామం అని తెలుస్తోంది. వీరు జీవనాధారం కోసం నాటకాలను, కళారూపాలను గ్రామాల్లో ప్రదర్శిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సంచారం చేసేవారు. ఈ సంచారంలో వీరికి కూచిపుడి బ్రాహ్మణుల శిష్యరికం లభించిందని, దీంతో యక్షగాన కళారూపాన్ని నేర్చుకున్నారని వినికిడి. తర్వాత కాలగతిలో వీరి కుటుంబాలు రాష్ట్ర వ్యాప్తంగా విడిపోయి అనేక కుటుంబాలుగా వృద్ధి చెందాయి. కొన్ని కుటుంబాల వారు వ్యవ సాయ వృత్తి చేపట్టగా, మిగి లిన వారు యక్షగానాలకు రూపాంతరాలైన హరికథలు, వీధినాటకాలు, కొరవంజి కళా రూపాలను పగటి వేశాల పేరుతో ఫకీరు వేషం, బుడబుక్కల వేషం, జంగందేవర వేషం, సోమిదేవి, సోమయాజీ, కాశీకావళ్ళు తదితర వేశాల్లో గ్రామాల్లో ప్రదర్శనలు ఇస్తూ వచ్చారు. ఇలా గ్రామాల్లో ప్రదర్శనలు ఇస్తూ కర్నూలు జిల్లా ఆత్మకూరు సమీపంలోని కొత్తబనకచర్ల, నంద్యాల సమీపంలోని పొన్నాపురం, నందికొట్కూరు, నాగనూరు, బిజినవేముల, కడప జిల్లాలో ప్రొద్దుటూరు, దువ్వూరు మండలం మీర్జగానిపల్లె, అనంతపురం జిల్లాలో హిందూపురం, తుంకుంట, కొత్తచెరువు, కర్నాటక రాష్ట్రంలోని చిక్‌బళ్ళాపురం, బాగేపల్లి ప్రాంతాల్లో స్థిరపడ్డారు. రాజమండ్రి, ఏలూరు ప్రాంతాల్లో పేరుగాంచిన యక్షగాన కళాకారులు విభూతి భవానీలింగం సోదరులు తమ సంబంధీకులుగా పార్వతీనగర్ కళాకారులు సగర్వంగా చెప్పుకుంటూంటారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుచే ప్రశంసలు పొందుతున్న కొండపల్లి వీరభద్రయ్య (ఫైల్)

ఆత్మాభిమాన ప్రతీక..

పార్వతీనగర్ గ్రామాన్ని నిర్మించడానికి కృషి చేసిన కొండపల్లి వీరభద్రయ్య స్వతహాగా మంచి కళాకారుడు. ఈ గ్రామ అవతరణ గురించి వివరిస్తూ.. కళాకారుడు డబ్బుకన్నా గౌరవాన్ని, మెప్పును ఆశిస్తాడు. వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ అందుకు పరిశ్రమిస్తాడు. కొందరు ఆకతాయిలకు కళాకారుల తీరు వినోదంగా మారింది. వారు చేసే అవమానాలకు, చిన్నచూపునకు కుమిలిపోవాల్సి వస్తుంది. కళాకారుని మనసు కళాకారుడే అర్థం చేసుకోగలడు. అందుకే ఆత్మాభిమానానికి ప్రతీకగా కళాకారులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి వారి కోసం ఓ గ్రామం ఏర్పాటు చేయాలనుకున్నది అంటారు వీరభద్రయ్య. ఆ కలకు ప్రతిరూపమే పార్వతీనగర్. తొలత ఈ గ్రామాన్ని ఏర్పాటు చేయాలన్న ఆశయంతో కర్నాటకలోనూ, ఇకర రాష్ట్రాలలోనూ ఉంటున్న తమ కళాకారులందరిని కలిసి గ్రామ ఆవశ్యకతను వివరించానని వీరభద్రయ్య తెలిపారు. దీనివల్ల తనకేదో స్వలాభం ఉంటుందని కొందరు విశ్వసించలేదని, అలాకాని వారు తన వెంట నడిచి నేడు ఈ గ్రామం అభివృద్ధి చెందడానికి కారణభూతులయ్యారని వీరభద్రయ్య అంటారు. 21 ఏళ్ల కృషి, తపన పార్వతీనగర్ ఆవిర్భావం వెనుక ఉన్నాయని ఆయన వివరించారు.

ప్రశంసల జల్లు..

పార్వతీనగర్ కళాకారుల సంఘం వారు 1985లో కడప ఆకాశవాణి జానపద విభాగం డైరెక్టర్ ఆర్.శ్రీనివాసులు ప్రోత్సాహంతో ఒక యక్షగాన కార్యక్రమం సమర్పించారు. అంతవరకు గ్రామాలకే పరిమితమై ఉన్న వీరి ప్రతిభ రాష్ట్రమంతటా ఆకాశవాణి ద్వారా ప్రతిధ్వనించింది. వీటిపై 1990లో దూరదర్శన్ ద్వారా పర్ణశాల యక్షగాన రూపకాన్ని పార్వతీనగర్ కళాకారులు సమర్పించారు. ఇంకా రాయలసీమలో చాలాచోట్ల ప్రదర్శించిన శ్రీరామజననం యక్షగాన రూపకం సరస్వతీపుత్ర శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రశంసలు పొందింది. అఖిలాంధ్ర హరికథల పోటీలో సంఘం బహుమతి గెలుచుకుంది. కళాపరంగా, సామాజికంగా తమకంటూ సమున్నత స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఈ కళాకారులు ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రుల చేత ప్రశంసలు అందుకున్నారు. ఈ కళాకారుల సంఘానికి ప్రారంభంలో ప్రభుత్వ సహాయం ఏమాత్రం లేదు. అనంతరం కళాకారులే ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు ముందుకు రావడంతో కొంత ఆర్ధికసాయం అందింది. అక్షరరశ్మి, జన్మభూమి, రచ్చబండ, రాజీవ్ పల్లెబాట, ఇందిరప్రభ, పర్యావరణం, రోడ్డు భద్రత, ఎయిడ్స్, పొదుపు, నీటి యాజమాన్యం, బ్యాంక్ సేవలపై అవగాహన తదితర అంశాల్లో పార్వతీనగర్ కళాకారుల ప్రదర్శనలు అనేకం ప్రజలను చైతన్య పరచడంలో దోహదపడ్డాయి.

తొలి రోజుల్లో ఆకాశవాణి అండ..

ఈ కళాకారులను స్థానిక పెద్దలు, దాతలు తొలి రోజుల్లో బాగా ఆదరించారు. ఇళ్ల స్థలాలు ఇప్పించడమేగాక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తూ అన్ని విధాలా ఆదుకున్నారు. ఆ తర్వాత 1985 ప్రాంతంలో ఆకాశవాణిలో జానపద విభాగం డైరక్టర్‌గా ఉన్న ఆరవేటి శ్రీనివాసులు కూడా ఈ కళాకారులను ఎంతో ప్రోత్సహించినట్లు తెలుస్తున్నది. ఆకాశవాణిలో వీరి యక్షగానాలను ప్రసారం చేయడమే కాకుండా అక్కడక్కడా ప్రదర్శనలిప్పించేందుకు కూడా ఆయన కృషి చేశారు. ఆ తర్వాత కడప జిల్లా సాక్షరతా సంఘం తరపున అక్షరాస్యత ఆవశ్యకతను ప్రజల్లో వివరించేందుకు కళారుపాలు ప్రదర్శించే అవకాశం వీరికి దక్కింది. అక్కడి నుంచి వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించే అవకాశం రావడంతో పార్వతీనగర్ కళాకారులు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడింది. తర్వాత వివిధ శాఖల అధికారులను కలవడం, కొత్త పథకాలను తీసుకోవడం, ప్రచార కార్యక్రమాలను రూపొందించడం పార్వతీనగర్ కళాకారుల నిత్యకృత్యం. ప్రచారంలో తమ నైపుణ్యం గురించి ఇతర శాఖల అధికారులకు తెలియజేసి, ఆ శాఖ కొత్త పథకాల ప్రచారానికి అనుమతి తీసుకుంటారు. కడప జిల్లాలో పనిచేసి ఇతర జిల్లాలకు బదిలీలపై వెళ్లిన అధికారులను కలిసి ఆయా ప్రాంతాల్లో కూడా పథకాల ప్రచార అవకాశాన్ని పొందుతున్నారు.

కట్టుబాట్లు..

వారసత్వంగా వచ్చిన కట్టుబాట్లను పార్వతీనగర్ కళాకారులు తప్పకుండా పాటిస్తున్నారు. గ్రామంలో నిర్మించుకున్న రామాలయం, శివాలయంలో మెదట పూజ చేయనిదే ఏపని చేయరు. కళా ప్రదర్శనల్లో మహిళలు పాల్గొనడంపై పూర్వం నుంచి నిషేధం ఉండడంతో మహిళా పాత్రలను పురుషులే ధరించడం పరిపాటైంది. మద్యం, ధూమపానాలతో పాటు ఇతర వ్యసనాలకు వీరు దూరంగా ఉంటారు. తమ పిల్లలు విద్యావంతులుగా మారుతున్న వారు కూడా ఏదో ఒక కళను నేర్చుకోవాలనే ఇక్కడి కళాకారులు తపిస్తుంటారు. కాలానికి అనుగుణంగా మారడం కూడా వీరికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ప్రస్తుతం యక్షగానం, పగటి వేశధారణ వంటి కళలకు ఆదరణ తగ్గడంతో దసరా, వినయకచవితి, ఉత్సవాలకు, తిరుణాళ్లకు అనుగునమైన ఘోరా, కొయ్యడ్యాన్స్, బృందావనం వంటి ఇతర కళారుపాల్లో కూడా ప్రావీణ్యం పొంది రాష్ట్ర వ్యాప్త ప్రదర్శనలతో నమ్ముకున్న కళల ద్వారానే జీవితాన్ని సాగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అందరి సహకార ఫలితమే పార్వతీనగర్

అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకోవాలనే నా ప్రయత్నానికి మరికొందరు కళాకారులు సహక రించడం వల్లనే పార్వతీనగర్ గ్రామం ఏర్పడింది. సమ కాలీన పరిస్థితులకు తగినట్లుగా మూలాలు దెబ్బతి నకుండా కళాప్రదర్శనలలో స్వల్ప మార్పులు చేసి ఆదరణ పొందుతున్నాం. పార్వతీనగర్ ఏర్పాటుకు సహకరించి, కళాకారులను ఆదరిస్తున్న వారికి రుణపడి ఉంటాం.

- కొండపల్లి వీరభద్రయ్య, పార్వతీనగరం వ్యవస్థాపకులు

కలెక్టర్ బాబురావ్ నాయుడు చేతులమీదుగా ప్రశంసలు పొందుతున్న పార్వతీనగర్ కళాకారులు (ఫైల్)

గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి
కోసం వస్తువులు
కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'

గురుజాడ అప్పారావు

'మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని
సాగిమొక్కుచు
మనుషులంటే రాయి
రప్పల
కన్న కనిష్టం
గాను చేస్తావేల బేలా
దేవుడెకడో దాగెనంటూ
కొండకోనల వెతుకులాడే
వేలా?
కన్ను తెరిచిన కనబడడో
మనిషి మాత్రుడి
యందులేడో
యెరిగి కోరిన కరిగి
యీడో ముక్తి?

కళారూపాలకు నిలయం పుష్పగిరి

దక్షిణ కాశీగా ప్రసిద్ధి

ప్రజాశక్తి - వల్లూరు

మండలంలోని పుష్పగిరి ఆలయం కళారూపాలకు నిలయంగా మారింది. ఆలయంలో ప్రాచీన కట్టడాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలో శివకేశవులు ఎక్కడా కనిపించని బ్రహ్మ దేవుని విగ్రహాలు ఉన్నాయి. ఇక్కడి ప్రాంతం పర్యాటకులకు ఎంతగానో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా శివరాత్రి, కార్తీక మాసం సందర్భంగా ఆలయం భక్తులు పర్యాటకులతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఇక్కడ సంతాన మల్లేశ్వరుడు, ఉమా మహేశ్వర, రాజ్యలక్ష్మి, యోగాంజనేయ, సాక్షి మల్లేశ్వర స్వామి ఆలయాలు ప్రముఖంగా చూడదగ్గ ప్రదేశాలు.

పుష్పగిరిలో కళా సంపద

పుష్పగిరి ఆలయం కళా సంపదకు పెట్టింది పేరు. బయట గోడల మీద ఉన్న శిల్ప సంపద అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. వరుస క్రమంలో ఉన్న ఏనుగులు, గుఱ్ఱాల మీద వీరులు చేసే విన్యాసాలు ఔరా అనిపిస్తాయి. రామాయణ ఘట్టాలతో పాటు నటరాజ నత్యాన్ని చెక్కిన తీరు గొప్పగా ఉంటుంది. ఈ విశిష్ట శిల్ప కళా సంపదను విహార యాత్రికులు సందర్శిస్తుంటారు.

మరో సరోవరం

పుష్పగిరిలో ఉన్న సరోవరాన్ని అమత్ సరోవరంగా అభివర్ణిస్తుంటారు. ఇక్కడికి వచ్చిన యాత్రికులందరూ స్నానాలు చేసే ఆలయాన్ని దర్శించుకుంటారు. పాపాగ్ని, కుముద్వతి, మాండవి నదులు పెన్నా నదిలో కలుస్తాయి. దాంతో ఈ ప్రదేశానికి పంచ నది క్షేత్రం అని పేరు వచ్చింది.

పోటెత్తుతున్న యాత్రికులు.

ప్రస్తుత కాలనుగుణంగా యాత్రికులు ఆలయానికి వస్తున్నారు. విద్యార్థులకు సెలవులు వస్తే దూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా ఇక్కడికి వస్తుంటారు. అలాగే ఫారిన్ కంట్రీస్ నుంచి కూడా యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చి పుష్పగిరి కళాసంపదను తిలకిస్తుంటారు. పుష్పగిరిలో వెళ్తే చాలా అద్భుత కళా రూపాలు శిల్పాలు ఉంటాయి. కడప నగరం నుంచి 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుష్పగిరి శైవులకు ,వైష్ణవులకు ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. ఆదిశంకరాచార్య మఠం ఇది మన రాష్ట్రంలో పుష్పగిరి ప్రాంతంలో తప్ప మరెక్కడా లేదు. దీనికి మరోపేరు దక్షిణ కాశి అని కూడా పిలుస్తుంటారు. కడప- కర్నూలు మార్గం ఎంహెచ్ -18 గుండా చెన్నూరు సమీపంలో ఎడమవైపు పక్క దారి గుండా 10 కిలోమీటర్ల దూరంలో కొండ మీద పుష్పగిరి క్షేత్రం ఉంటుంది. పక్కనే పెన్నా నది ప్రవహిస్తూ ఆహ్లాదం అందిస్తుంది. ఆ నదిలో వచ్చిన పిల్లలు పెద్దలు ఆనందంతో గంతులు వేస్తూ అనేక రకాలు క్రీడాంశాలతో ఆడుకుంటూ సెలవు దినాలను ఆనందంగా గడుపుతారు.

పుష్పగిరి కి చేరుకోవడం ఎలా?

కడప నుంచి వచ్చే వారు చెన్నూరు, ఉప్పరపల్లి మీదుగా పుష్పగిరి చేరుకోవచ్చు. ఖాజీపేట నుంచి వచ్చేవారు చింతల మీదుగా వెళ్లేందుకు వాహనాలు అందుబాటులో ఉన్నాయి. జాతీయ రహదారి 7 గుండా వచ్చేవారు అనంతపురం నుంచి తాడిపత్రి వల్లూరు, ఆదినిమ్మాయపల్లి మీదుగా పుష్పగిరి చేరుకోవచ్చు.

వేగాన్ని తగ్గిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం

ఎస్ఐ బి.పెద్ద ఓబన్న

ప్రజాశక్తి - వల్లూరు

వాహనాల్లో వెళ్లేటప్పుడు ప్రమాదాలకు గురి కాకుండా వేగాన్ని తగ్గించి గమ్యాన్ని చేరినప్పుడు మన కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంటుందని వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న పేర్కొన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ కడప-తాడిపత్రి జాతీయ రహదారి ప్రధాన రహదారులపై అతివేగంగా వెళ్లే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు వికలాంగులైన సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. అయినా కొంతమంది వాహనదారుల్లో మార్పు రావడం లేదని పేర్కొన్నారు. ఈ అతివేగం నిర్మూలించడానికి అక్కడక్కడా భారీ గేట్లు కూడా ఏర్పాటు చేశామని, కానీ వాహనదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం ద్వారా పెను ప్రమాదానికి గురవుతున్నారని తెలిపారు. వేగంగా వెళ్లి వాహనాల ఓవర్టేక్ చేయడం వల్ల యాక్సిడెంట్స్ ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, వాహనదారులు దయచేసి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.ప్రతి ఒక ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలన్నారు. కారు నడిపేవారు ప్రతి ఒక్కరూసీట్ బెల్ట్ ధరించి వాహనాన్ని నడపాలన్నారు.

మహిళలు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలి..

మహిళలు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్ఒఎస్ ఆప్షన్‌పై నొక్కితే, వెంటనే 10 సెకండ్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేట్‌గా రికార్డింగ్ ఘటన స్థలం లొకేషన్‌తో సహా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరిపోతుందన్నారు. బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థమవుతుందని, నిమిషాల వ్యవధిలో వారు ఘటన స్థలానికి వచ్చి రక్షిస్తారని వివరించారు. మహిళలు శక్తి యాప్‌ను మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల సమస్యలు ఎదురైనప్పుడు శక్తి యాప్‌లో ఎస్ఒఎస్ బటన్ నొక్కితే వెంబడే పోలీసులు మీరున్న గమ్యాన్ని చేరుకొని సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు.

తాను బాధ్యతలు చేపట్టిన తరువాత మండలంలోని ప్రతి పల్లె గురించి పూర్తి అవగాహన తెచ్చుకున్నానని, దీని ద్వారా పల్లెలలో అక్రమ మద్యం, బిల్ట్ షాప్‌లు నిర్మూలించానని చెప్పారు. అక్రమ మద్యం విక్రయించేవారిపై కేసులు నమోదు చేసి ముద్దాయిలను రిమాండుకు పంపానని చెప్పారు. మండలంలో ఎలాంటి గుట్కా విక్రయాలు జరగకుండా నిఘా నిర్వహించామన్నారు. అనుమానం ఉన్న దుకాణాలపై తనిఖీలు నిర్వహించి తప్పు చేశారని తేలితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలుతీసుకుంటామని ఎస్ఐ పెద్ద ఓబన్న చెప్పారు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం- ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 45 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
డా|| ఇ.మారుతి ప్రతాప్ రెడ్డి
ఐ.ఏ.ఎస్.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం- ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 45 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ఎస్. శోభన్‌బాబు
ఉపాధ్యాయుడు,తిప్పిరెడ్డిపల్లె,
చాపాడు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.

ఆదర్శ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

కార్పొరేట్ స్థాయిలో విద్యబోధన
ప్రిన్సిపల్ ఎం.సురేష్ బాబు

ప్రజాశక్తి- వల్లూరు

మండలంలో 12 సంవత్సరాల కాలంలోనే ఎందరో విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయికి చేర్చి వారి ఉజ్వల భవిష్యత్తు పెద్దపీట వేసిన పాఠశాలే ఆదర్శ పాఠశాల అని పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 500 మంది విద్యార్థులున్నారని, ఇంటర్‌లో 200 మంది విద్యార్థులు మొత్తం 700 మంది విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో చదువుతున్నారని పేర్కొన్నాను. విద్యార్థులు క్రీడల్లో, జనరల్ నాలెడ్జిలో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఆదర్శ పాఠశాల పేరును తీసుకెళ్లారని ఎన్నో పతకాలను పాఠశాలకు అందించారని పేర్కొన్నారు. అటు విద్యా రంగంలో గాను 10 తరగతిలో అధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటికి విద్యార్థి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంటర్‌లోనూ ఎందరో విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారని చెప్పారు. ట్రిపుల్‌ఐటిలో ఎందరో విద్యార్థులు సీట్లు సాధించి పాఠశాల పేరు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి తీసుకు వెళ్లారని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వం దూరపు విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించి ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్‌లో (APOSS) ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం.
అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కలదు. All Groups (E.M.& T.M)
ఎంసెట్, ఇతర అర్హత పరీక్షలకు అవకాశం. M.P.C.; Bi.P.C.; CEC; MEC
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ఎల్. అనిల్ కుమార్ రెడ్డి
కోఆర్డినేటర్, సెల్: 9491514301
ఎస్. వెంకటరాముడు
కరస్పాండెంట్, సెల్: 9885854468
అడ్మిషన్లు జరుగుచున్నవి
V.R.దూర విద్యా కేంద్రము
నంద్యాల రోడ్డు, మైదుకూరు, కడప జిల్లా.

పర్యాటక కేంద్రంగా అల్లాడుపల్లె

- బ్రహ్మంగారి గురువుగా వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రసిద్ధి
- ప్రతి సోమవారమూ అన్నదానం
- శుభకార్యాలకు అనువైన ప్రాంతం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె శ్రీవీరభద్ర స్వామి దేవస్థానం ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివద్ధి చెందుతుంది. ప్రతి సంవత్సరమూ దసరా నవరాత్రులు, కార్తిక మాసం, శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వీటితో పాటు ప్రతి సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పల్లకి సేవ నిర్వహిస్తున్నారు. ఆరోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, ఇఒ శ్రీనివాసులు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆలయ అభివద్ధికి కషి చేస్తున్నారు.

ఆలయ చరిత్ర

బ్రహ్మంగారు తన 12వ ఏట బనగానపల్లిలో పశవుల కాపరిగా ఉన్న సమయంలో వీరభద్రస్వామి విగ్రహన్ని స్వయంగా మలిచి ఆయనను గురువుగా భావించి కాలజ్ఞానం రచించారు. కొంతకాలానికి అధిక వర్షానికి కొండల్లో నీరు ప్రవహించడంతో స్వామి వారి విగ్రహం కుందూనదిలో కొట్టుకొచ్చి అల్లాడుపల్లె ప్రాంతంలో నిలిచిపోయింది. నదిలో నుండి వచ్చి పిల్లలతో ఆడుకునేవాడట. వారిని ఓడించి వారి వద్ద నుండి తినుబండారాలు తీసుకొని నీటిలో దూకి మాయమయ్యేవాడని, పెద్దలకు ఈ విషయం తెలిసి వారు పట్టుకున్నారు. వారికి తను వీరభద్రస్వామి నని తన విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూచించారంట. కేతవరం గ్రామస్తులు స్వామివారి విగ్రహాన్ని ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతానికి తీసుకుని రాగానే అక్కడినుండి విగ్రహం కదలక పోవడంతో ఆ ప్రదేశంలోనే స్వామివారికి గర్భగుడిని నిర్మించారు. వీరభద్ర స్వామి విగ్రహ ఏర్పాటు కార్యక్రమంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పాల్గొన్నాడని పెద్దలు చెబుతున్నారు. అందుకే ఇప్పటికీ బ్రహ్మంగారి మఠంలో ఏ కార్యక్రమం చేపట్టే సమయంలో నైనా ముందుగా అల్లాడుపల్లెలో పూజలు చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి శివరాత్రికి వేలసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు. మన జిల్లాతోపాటు చిత్తూరు, అనంతపురం, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. మహాశివరాత్రి తిరుణాల సందర్భంగా రైతులు అధిక సంఖ్యలో ఎద్దుల బండ్లలో, ట్రాక్టర్లలో తరలివస్తారు. శనగ, అలసంద గుగ్గులు, పానకాన్ని యాత్రికులకు ప్రసాదంగా పంచి పెట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ ఆవరణలో బావి, కోనేరు కూడా ఉన్నాయి. స్వామి వారితో పాటు దేవాలయ ప్రాంగణంలో శివుడు లింగ రూపంలో ఉన్న దశ్యాన్ని ఇక్కడ చూడొచ్చు.

ఆలయానికి చేరుకునే మార్గాలు

మైదుకూరు- ప్రొద్దుటూరు ప్రధాన రహదారి సమీపంలో దేవాలయం ఉండటం వల్ల ప్రయాణానికి సులువుగా ఉంటుంది. మైదుకూరు - ప్రొద్దుటూరు ఆర్‌టిసి బస్సులు నిత్యం ప్రయాణిస్తుంటాయి. ఆటోలు, ప్రయివేట్ వాహనాలు అన్ని సమయాలలో అందుబాటులో ఉంటాయి. పండుగ సమయాలలో నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం ఉంటుంది. సోమవారాలు భద్రకాళి సమేత వీరభద్రస్వామి అన్నదాన సత్రంతో పాటు సర్వజన అన్నదాన సత్రం, ఆర్యవైశ్య, విశ్వబ్రాహ్మణ సత్రాలతో పాటు అనేకమంది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆలయ సమీపంలో కుందూ నది

అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం సమీపంలోని కుందూ నది నిరంతరం ప్రవహిస్తుంటుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు నదిలో స్నానం ఆచరించి ఆలయానికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తుంది. వేసవిలో కూడా దాదాపుగా నదిలో నీటి ప్రవాహం ఉంటుంది. కార్తీక మాసం పూర్తిగా శివమాల, అయ్యప్ప స్వామి మాల ధరించే భక్తులు ఆలయ ఆవరణలో వారి దీక్ష కాలం పూర్తి అయ్యే గడుపుతారు. కార్తీక మాసంలో మహిళలు నదిలో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకుంటారు.

అందుబాటులో లేని పార్క్, స్నానపుఘట్టాలు

అల్లాడుపల్లె దేవళాలకు నిత్యం భక్తులు ప్రజలు వస్తుంటారు. ప్రధాన రహదారికి సమీపంలో ఆలయం ఉండడం, పక్కనే కుందూ నది ప్రవహిస్తుండడం ఆలయానికి పర్యాటక శోభ కలిసొస్తుంది. అయితే ఆలయ ఆవరణలో పార్కు, కుందూ సమీపంలో స్నానపు ఘట్టాలను ఏర్పాటు చేస్తే వచ్చే యాత్రికులకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు వారి పిల్లలతో కాలక్షేపం చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. గతంలో పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినప్పటికీ ఏర్పాటుకు నోచుకోలేదు. రాబోయే రోజుల్లో పార్కు ఏర్పాటు చేసి స్నానపు ఘట్టాలు నిర్మిస్తే అల్లాడుపల్లె

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

వీరభద్ర స్వామి దేవస్థానం పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేసేందుకు కషి చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నాం. ఇప్పటికే క్యూలైన్లు, తాగునీరు, పార్కింగ్, ప్రతి సోమవారం అన్నదానం ఏర్పాట్లు చేపడుతున్నాం. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిత్యం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపడుతున్నాం. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతున్నాం. ఆలయ కమిటీ సభ్యులకు ప్రజలు సహకరించి అల్లాడుపల్లె దేవళాలు పరిశుభ్రంగా ఉంచేందుకు కషి చేయాలి. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సౌకర్యంతో అల్లాడుపల్లెను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు చర్యలు చేపడుతున్నాం.

- పెరుగు వీరనారాయణ యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, అల్లాడుపల్లె దేవళాలు.

యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపడుతున్నాం. పండుగ రోజులలో, సోమవారం స్వామివారికి నిర్వహించే ప్రత్యేక పూజలలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తాగునీరు, పారిశధ్యం, ప్రథమ చికిత్స కల్పిస్తున్నాం. యాత్రికులు కూడా దేవస్థాన సిబ్బందికి సహకరించి దేవళాలు అభివద్ధికి కషి చేయాలి.

- శ్రీనివాసులు, ఇఒ, అల్లాడుపల్లె దేవళాలు.

అలనాటి వల్లభాపురమే నేటి వల్లూరు

ప్రజాశక్తి - వల్లూరు

ఈ ఆలయం వల్లూరు ప్రాంతానికి గత వైభవానికి ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తోంది. 13వ శతాబ్దంలో అంబదేవుడు వల్లూరు రాజధానిగా చేసుకొని పరిపాలించేవాడు. ఈ ఆలయం మొత్తం 5 సెంట్ల విస్తీర్ణంలో ఉంది. ఆలయ ప్రాంగణాన్ని కాపాడుకునేందుకు 13వ ఆర్థిక సంఘం రూ. 26 లక్షల నిధులు మంజూరు చేసింది. శిల్పి ఉలి అంచులు ఓం ఓం కతులు కలిగిన సుందర దేవతామూర్తులు ఎన్నో పూజలు అభిషేకాలు బ్రహ్మోత్సవాలు వైభవాలు అందుకున్న దేవతామూర్తులు అడుగడుగునా సాగు భూముల్లో కనిపిస్తూ తమ స్థితిని తీసుకో మంటున్నారు. వల్లూరు సాంస్కతిక పట్టణంగా భావించి అభివద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. చోళ కాలం కాకతీయుల వైభవం విజయనగర శిల్ప వైవిధ్య వికాసాలను సంకేతంగా నిలిచిన నగరం అలనాటి వల్లభాపురం ప్రస్తుత వల్లూరు కడప జిల్లాలోని వల్లూరు మండలం లో తదితర ప్రాంతాల్లో విభజిస్తున్న శాసనాలు ఆలయాలు నాటి వైభవాని మనకు తెలుపుతున్నాయి. ప్రాచీన తెలుగు భాషకు నిలువెత్తు ఆధారమైన గోటూరు, అంబవరం గ్రామాల్లోని ఆలయాల్లో శాసనాలు ఎన్నో లభ్యమయ్యాయి.

శిల్ప కళా సంపద

మబ్బు దేవాలయం రాతి గోడలపైన వెలకట్టలేని శిల్ప కళా సంపద ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. వేల కోట్లకు ఈ శిల్ప సంపద చాటి చెబుతోందన్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి పురాతనమైన ఆలయాలను మళ్లీ మనుగడలోకి తీసుకుని వచ్చి పూజలు నిర్వహిస్తే గ్రామాల అభివద్ధి చెందుతాయని అంటున్నారు.

రైతుల కల్పతరువు కుందూ

ప్రజాశక్తి - చాపాడు

రైతుల కల్పతరువుగా కుందూనది నిలుస్తుంది. కుందూనదిని కుముద్వతి అని పిలిచేవారు. కష్ణాబేసిన్ నుంచి పెన్నా బేసిన్ వరకు పరుగులు తీసే కుందునదికి చరిత్ర ఉంది. అటు కర్నూలు జిల్లా ఇటు కడప జిల్లాలో భూగర్భజలాల అభివద్ధికి దోహదపడుతోంది. ప్రత్యక్షంగా అందక పోయినా ఎందరో రైతులకు పరోక్షంగా సాగునీరు అందుతోంది. ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి వేలాది ఎకరాలకు సాగునీరు కల్పిస్తున్నారు. కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామం వద్ద ప్రారంభమయ్యే కుందునది. 280 కి.మీ. ప్రయాణించి కడప జిల్లా కమలాపురం సమీపంలోని పెన్నానదిలో కలుస్తుంది. కుందూనదికి గాలేరు, జర్రేరు, పాలేరు వంటి ఉపనదులు ఉన్నాయి. మద్దిలేరు, వక్కిలేరు, భవనాసి, నిప్పులవాగు, సంకలవాగు వంటి నదులు ఇందులో కలుస్తాయి. వర్షాకాలంలో ఉరకలెత్తే కుందూనది ద్వారా పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు చేరడం, పంటలను తుడిచిపెట్టి రైతులకు అప్పుడప్పుడూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. నల్లమల, ఎర్రమల కొండల మధ్య కుందూనది ప్రవహించడంతో కుందూ నాగరికత అని పిలిచేవారు. నదికి ఇరువైపులా నల్లరేగడి నేలలు ఉండటంతో నల్లరేగడి అనే వారు. రానురానూ రేగడినాడుగా పిలిచేవారు. రేగడినాడును పరిపాలించిన రాజులను రేనాటిరాజులుగా పిలిచేవారు. చోళులు, పల్లవులు, గుప్తులు, కాకతీయరెడ్డిరాజులు, తుళువంశపురాజులు, అరవీటిరాజులు ఒకరేమిటి పాలెగాళ్ల నవాబులు, ఆంగ్లేయులు పరిపాలించారు. కర్నూలు జిల్లాలో నందికొట్కూరు, నంద్యాల, ఆత్మకూరు, పాణ్యం, కోయిలకుంట్ల, నియోజకవర్గాలు, కడప జిల్లాలో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల మీదుగా ప్రవహిస్తుంది. గత ప్రభుత్వం కుందూ నది ఆధునీకరణ పనులను చేపట్టినది. ఏటా అధిక వర్షాలు, వరదలు పోటెత్తే సమయంలో కుందూ నది తీర పంట పొలాలు, గ్రామాలు వరదలో చిక్కుకుని తీవ్రనష్టం వాటిల్లుతోంది. గత ప్రభుత్వం రైతుల,ప్రజల పరిస్థితి అర్థం చేసుకొని సమస్యకు శాశ్విత పరిష్కారం చూపేందుకు ప్రణాళిక సిద్ధం చేసినది.

అయితే ఆధునీకరణ పనులు పూర్తి చేయకుండానే నిలుపుదల చేశారు. కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా నుంచి కడప జిల్లాలోని వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లె వరకు కుందూ నది వెడల్పు చేసేందుకు 183 కి.మీ. మేరకు రూ.1350 కోట్లతో పనులు ప్రారంభించారు.35 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి వీలుగా కుందూ నదిని విస్తరించాలని పనులు ప్రారంభించారు. అందులో భాగంగా సివిల్ వర్క్సుకు రూ.800 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ఎక్కువ భాగం మట్టిపనులు చేపట్టారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన పనులను నిలుపుదల చేశారు. తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టలేదు. జిల్లాలో పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, వల్లూరు మండల్లాల్లో కుందూ నది సుమారుగా 110 కి.మీలు ప్రవహిస్తోంది. కుందూనది పరివాహక ప్రాంతాల్లో పసుపు వరి ఇతర ఆరుతడి పంటలను సాగుచేపడుతున్నారు. వరి పంటను నూర్పిడి చేసిన తర్వాత కొంతమంది తిరిగి రబీలో వరి పంటను సాగుచేపడుతున్నారు. మరి కొంతమంది రైతులు నూగు, దోస, కూరగాయలు వంటి ఆరుతడి పంటలు సాగు చేపడుతూ ఉపాధి పోందుతున్నారు. కుందూ పరివాహక ప్రాంతాల్లోని రైతులకు నది కల్పతరువుగా మారి వారి జీవనోపాధికి అండగా నిలుస్తుంది.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.
45వ వార్షికోత్సవం
డా॥ ఎ.మహాలక్ష్మి, డా॥ కె.మాధవి
సి. పెంచల్ రెడ్డి, MPHEO
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
మిడుతూరు, ఖాజీపేట మండలం, కడప జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
45వ వార్షికోత్సవం
మారుతి వైన్స్
ప్రొద్దుటూరు రోడ్డు, దువ్వూరు, కడప జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
45వ వార్షికోత్సవం
దాసరి వేమయ్య
వార్డెన్, బాలుర వసతి గృహం,
చెన్నూరు, చెన్నూరు మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45వ వార్షికోత్సవం
తెలుగు పత్రికా రంగంలో నూతన ఒరవడితో ప్రజాపక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
తిమ్మిరెడ్డి రాజశేఖర్
పెద్ద జొన్నవరం, దువ్వూరు.
నల్లబిమ్మరెడ్డి వెంకటేశ్వర రెడ్డి
పెద్ద జొన్నవరం, దువ్వూరు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45వ వార్షికోత్సవం
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.
నాగలక్ష్మమ్మ
ప్రత్యేక అధికారి,
కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల,
చాపాడు.

చదవండి! చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి
చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
39/525, అరవిందనగర్,
రామాలయం వీధి, కడప.